@vaartanews @mvnewstv
www.mivaartanews.com
TGBIL/25/A0512
మన వార్త
AP EDITION
ప్రతి అక్షరం... ప్రజల కోసం
విజయవాడ
సోమవారం 19 అక్టోబర్ 2026
సంపుటి : 2
సంచిక : 260
పేజీలు : 8 వెల : 5/-

వార్త
విలేకరులు కావలెను
ఈ క్రింది నెంబర్లకు వాట్సప్ ద్వారా తమ వివరాలు పంపగలరు
96763 94932

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న మీ వార్తన్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను
ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్సీ ఇంచార్జ్లు, మండలాల వారీగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం ఉంటుంది

# ప్రజల దృష్టి మళ్లించేందుకే రాష్ట్రపతి పాలన డిమాండ్

వైసీపీనే క్షేత్రస్థాయిలో గొడవలు సృష్టిస్తోందని పల్లా ఆరోపణ

జగన్‌పై ఉన్న కేసులను గుర్తు చేసిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు

స్వేచ్ఛాయుత ఎన్నికల నిర్వహణే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం



**అమరావతి**

రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలంటూ వైసీపీ చేస్తున్న డిమాండ్, ప్రజల దృష్టిని మళ్లించేందుకు పన్నిన రాజకీయ ఎత్తుగడ అని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు విమర్శించారు. ఒకవైపు క్షేత్రస్థాయిలో ఉద్దేశపూర్వకంగా గొడవలు సృష్టిస్తూ, మరోవైపు శాంతిభద్రతలు క్షీణించాయని ఆరోపించడం వైసీపీ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని ఆయన ఆదివారం మీడియా సమావేశంలో మండిపడ్డారు. జగన్‌రెడ్డితో పాటు వైసీపీ నేతలపై ఉన్న క్రిమినల్ కేసుల నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే ఈ డ్రామా - మిగతా3లో



## ఓట్ల చోరీకి పాల్పడుతున్న వారికి శిక్ష తప్పదు

- ఓటు చోరీకి మోదీ ప్లాన్.. అమిత్ షా అమలు
- సీఈసీ ద్వారా కార్యరూపం
- గోవాలోని మర్గావ్‌లో జరిగిన కాంగ్రెస్ గోయ్ రఖోన్ యాత్రలో రాహుల్ గాంధీ
- కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ రాజ్యాంగాన్ని పరిరక్షించే శక్తి
- ఎట్టి పరిస్థితుల్లోనూ మోదీ, షా, జ్ఞానేశ్ కుమార్‌లను వదిలిపెట్టేది లేదు

### ఎన్నికల ప్రవర్తనా నియమావళి..

# ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు!

- ప్రవర్తనా నియమావళిని రూపొందించిన ఎన్నికల సంఘం
- కచ్చితంగా పాటించాల్సిందే
- ఎన్నికలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ఎన్నికల సంఘం ప్రవర్తనా నియమావళిని రూపొందించింది
- అభ్యర్థులు, అతని అనుచరులు, రాజకీయ పార్టీల నాయకులు ఈ ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా పాటించాల్సిందే.



**అమరావతి**

స్థానిక సంస్థల ఎన్నికల పోరు మొదలైంది. నగరపాలక సంస్థ ఎన్నికలకు అభ్యర్థులు నామినేషన్లు వేసి ప్రచారానికి సిద్ధమయ్యారు. అయితే ఎన్నికలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ఎన్నికల సంఘం ప్రవర్తనా నియమావళిని రూపొందించింది. అభ్యర్థులు, అతని అనుచరులు, రాజకీయ పార్టీల నాయకులు ఈ ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా పాటించాల్సిందేనని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ఇది అమలులో ఉంటుంది. అభ్యర్థులు కులాలు, మతాలు లేదా భాషల మధ్య విభేదాలు సృష్టించకూడదు. అలాంటి కార్యకలాపాల్లో పాల్గొనకూడదు. జాతి, మతం, కులం, ప్రాంతం ప్రాతిపదికగా ఓటు వేయమని అడగరాదు. ఆలయాలు, మసీదు, - మిగతా3లో



## సౌదీ అరేబియాలోని భారతీయులకు అలర్ట్

- భద్రతా నిబంధనలు పాటించాలంటూ ఆదేశం
- హౌతీ తిరుగుబాటుదారుల దాడులతో సౌదీలోని భారతీయ కార్యాలయం అడ్వైజరీని జారీ
- అత్యవసర హెచ్చరికలు వస్తే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించింది

# ప్రజాస్వామ్యాన్ని కాపాడండి..

## గవర్నర్‌ను కలిసిన జగన్



- స్థానిక ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో అధికార పక్షం అక్రమాలకు పాల్పడుతోందని ఫిర్యాదు
- ఎన్నికల ప్రక్రియకు కేంద్ర బలగాల పర్యవేక్షణ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి
- ఓటమి భయంతోనే చంద్రబాబు దాడులు చేయిస్తున్నారని ఆరోపణ
- ప్రజాస్వామ్య పరిరక్షణకు న్యాయపరమైన పోరాటం చేస్తామని స్పష్టీకరణ

**అమరావతి**

రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని వైసీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్‌ను కోరారు. ఆదివారం ఆయన రాజ్‌భవన్‌లో గవర్నర్‌తో భేటీ అయ్యారు. పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో అధికార కూటమి అప్రజాస్వామిక పద్ధతులకు పాల్పడుతోందని, ప్రతిపక్ష అభ్యర్థులను నామినేషన్లు వేయకుండా అడ్డుకుంటున్నారని గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు. సమావేశం అనంతరం జగన్ మీడియాలో మాట్లాడుతూ, రాష్ట్రంలో ఇంతటి అప్రజాస్వామిక వాతావరణాన్ని - మిగతా3లో

# ముగిసిన గడువు



- పలుచోట్ల నామినేషన్లు వేయని వైఎస్సార్సీపీ అభ్యర్థులు
- మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ పరిసమాప్తమైంది
- మూడు రోజుల పాటు సాగిన ఈ ప్రక్రియలో ప్రధాన పార్టీల అభ్యర్థులు భారీగా నామపత్రాలు సమర్పణ
- కొన్నిచోట్ల వైఎస్సార్సీపీ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయలేదు

**అమరావతి**

మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ పరిసమాప్తమైంది. మూడు రోజుల పాటు సాగిన ఈ ప్రక్రియలో ప్రధాన పార్టీల అభ్యర్థులు భారీగా నామపత్రాలు సమర్పించారు. కొన్నిచోట్ల వైఎస్సార్సీపీ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయలేదు. మరికొన్ని చోట్ల ఆలస్యంగా వెళ్లడంతో నామపత్రాలను అధికారులు తిరస్కరించారు. అలానే మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి పలు చోట్ల వైఎస్సార్సీపీ అభ్యర్థుల నామినేషన్లు దాఖలు అవ్వలేదు. పల్నాడు జిల్లా గురజాలలో వైఎస్సార్సీపీ అభ్యర్థులు ఒక్క నామినేషన్ కూడా సమర్పించలేదు. అటు నిర్దేశిత గడువులోగా నామినేషన్ సమర్పించలేని కారణంగా పిడుగురాళ్ల మున్సిపాలిటీ ఛైర్మన్ పదవికి పోటీ చేసే అవకాశాన్ని వైఎస్సార్సీపీ అభ్యర్థి షేక్ అబ్దుల్లా కోల్పోయారు. 20 నిమిషాలు ఆలస్యంగా - మిగతా3లో



## సీఈసీని ఎవరూ కాపాడలేరు

- వెంటనే సర్‌ను నిలిపివేయాలి
- ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాల్సిందే
- ఎన్నికల సంఘం వ్యవస్థలో సమూల మార్పులు చేపట్టాలని కాంగ్రెస్ మరోసారి డిమాండ్



## మా తీర్పు కాగితాలకే పరిమితం కావాలా?

- రుతుక్రమ ఆరోగ్యంపై రాష్ట్రాల నిర్లక్ష్యం
- సుప్రీం కోర్టు సీరియస్
- రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 కింద రుతుక్రమ ఆరోగ్యాన్ని ప్రాథమిక హక్కుగా గుర్తించిన చారిత్రాత్మక తీర్పు అమలుపై రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నిర్లక్ష్యంపై సుప్రీం కోర్టు తీవ్ర ఆగ్రహం

## ముంచుకొస్తున్న ఎల్‌నినో ముప్పు

- నీటి వృథాను అరికడితేనే సంక్షోభానికి కళ్లెం!
- ఎల్‌నినో పరిస్థితుల్లో రానున్న రోజుల్లో నీటి కొరత తలెత్తే అవకాశం ఉంది
- ఈ నేపథ్యంలో నిపుణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచిస్తున్నారు



# సౌదీ అరేబియాలోని భారతీయులకు అలర్ట్



సౌదీ అరేబియాలో భద్రతాపరమైన ఆందోళనలు పెరుగుతున్న నేపథ్యంలో భారత రాయబార కార్యాలయం కీలక సూచనలు జారీ చేసింది. సౌదీ ప్రభుత్వం జారీచేసే మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని భారతీయులకు సూచించింది. ప్రమాదం తొలగిపోయేవరకు ఇళ్ల నుంచి బయటకు రావొద్దని కిటికీలు, అద్దాలు, బాల్కనీలకు దూరంగా సురక్షితమైన గదుల్లోనే ఉండాలని పేర్కొంది. మక్కా, మదీనా, రియాద్, తూర్పు ప్రావిన్సుల్లో అత్యవసర సహాయం కోసం '911' నంబర్‌కు, మిగతా ప్రాంతాల వారు '998' నంబర్‌కు కాల్ చేయాలని భారత ఎంబసీ సూచించింది. ముఖ్యంగా దాడికి సంబంధించిన ఫోటోలు, వీడియోలను సోషల్ మీడియాలో షేర్ చేయవద్దని భారత ఎంబసీ హెచ్చరించింది.

సౌదీ అధికారులు అత్యవసర హెచ్చరికల కోసం జాతీయ ముందస్తు హెచ్చరిక వేదిక ద్వారా జారీ చేస్తున్న తాజా మార్గదర్శకాలను గమనించాలని, వాటిని తప్పనిసరిగా పాటించాలని ఆదివారం సూచించింది. అత్యవసర హెచ్చరికలు అందినప్పుడు ఆందోళన చెందకుండా ప్రశాంతంగా ఉండాలని సౌదీ అధికారులు సూచించారు. ప్రమాదం తొలగిపోయే వరకు భవనంలోని సురక్షిత ప్రాంతానికి వెంటనే వెళ్లాలని, వీలైతే కిటికీలకు దూరంగా ఉన్న లోపలి గదిలో ఉండాలని తెలిపారు. ప్రమాదం ముగిసే వరకు ఇళ్లను లేదా భవనాలను విడిచి బయటకు రావద్దని, బహిరంగ ప్రదేశాలు, కిటికీలు, అద్దాలకు దూరంగా ఉండాలని సూచించారు. బాల్కనీలు, భవనాల పైకప్పులపై నిలబడకూడదని స్పష్టం చేశారు.

**బయట ఉంటే ఏం చేయాలి?**

హెచ్చరికలు వచ్చిన సమయంలో బయట ఉన్నవారు సమీపంలోని భవనంలోకి వెళ్లాలని లేదా బలమైన రక్షణ కల్పించే గోడ వంటి నిర్మాణం వెనుక ఆశ్రయం పొందాలని సూచించారు. జనసమూహాలు, ప్రమాదకర ప్రాంతాలకు దూరంగా ఉండాలని, ఘటనలకు సంబంధించిన ఫొటోలు తీయడం మానుకోవాలని మార్గదర్శకాల్లో పేర్కొన్నారు. వాహనం నడుపుతున్న సమయంలో అత్యవసర హెచ్చరిక అందితే వంతెనలు, ఎత్తైన భవనాలకు దూరంగా రహదారి పక్కన వాహనాన్ని నిలిపివేయాలని సూచించారు. అధికారుల నుంచి తదుపరి సమాచారం వచ్చే వరకు వారి సూచనలను పాటించాలని తెలిపారు.

**అత్యవసర నంబర్లు ఇవే**

ప్రమాదం లేదా ముప్పు ఎదురైనప్పుడు సౌదీ అరేబియాలోని మక్కా, మదీనా, రియాద్, తూర్పు ప్రావిన్స్ ప్రాంతాల్లో 911 నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. మిగతా ప్రాంతాల్లో అత్యవసర సహాయం కోసం 998 నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు. ప్రభుత్వ అధికారిక మార్గాల ద్వారా వెలువడే ప్రకటనలు, సూచనలను మాత్రమే అనుసరించాలని భారత రాయబార కార్యాలయం భారతీయులకు విజ్ఞప్తి చేసింది.

**రియాద్ విమానాశ్రయంపై దాడితో ఆందోళనలు**

యెమెన్‌కు చెందిన హౌతీ తిరుగుబాటుదారులు సౌదీ అరేబియాపై డ్రోన్లు, క్షిపణులతో దాడులు చేస్తున్న నేపథ్యంలో భద్రతాపరమైన ఆందోళనలు పెరిగాయి. అక్టోబర్ 10న రియాద్‌లోని కింగ్ ఖాలిద్ అంతర్జాతీయ విమానాశ్రయంపై జరిగిన ప్రాణాంతక దాడిలో ఓ భారతీయుడు మృతి చెందగా, పలువురు గాయపడ్డారు. ఈ ఘటనతో భారత రాయబార కార్యాలయం మరోసారి భద్రతా సూచనలు జారీ చేసింది.

**హౌతీలకు సౌదీ హెచ్చరిక**

మరోవైపు తమ విమానాశ్రయాలతోపాటు ఓడరేవులు, చమురుకేంద్రాలు, పౌర సదుపాయాలపై తక్షణమే దాడులు నిలిపివేయాలని హౌతీ రెబల్స్‌కు సౌదీ హెచ్చరిక చేసింది. రియాద్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కూటమి అధికార ప్రతినిధి మేజర్ జనరల్ తుర్కీ అల్-మల్కీ ఈ మేరకు హెచ్చరిక చేశారు. అభా, నజ్రాన్, జాజాన్ విమానాశ్రయాలపై హౌతీలు చేసిన దాడుల వీడియోలను మీడియా ముందు ప్రదర్శించారు. సౌదీలోని విమానాశ్రయాలపై జరిగిన వరుస దాడుల్లో 19మంది ప్రాణాలు కోల్పోగా, 364మంది గాయపడినట్లు అధికారులు వెల్లడించారు. యెమెన్ పౌరులకు హాని జరగకుండా హౌతీల సైనిక స్థావరాలనే తమ బలగాలు దాడులు చేస్తున్నట్లు సౌదీ కూటమి మేజర్ జనరల్ తెలిపారు.

# ఓట్ల చోరీకి పాల్పడుతున్న వారికి శిక్ష తప్పదు



ఓట్లచోరీకి పాల్పడుతున్న ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, జజుజ జ్ఞానేశ్ కుమార్ త్వరలోనే చట్టం ముందు నిలవాల్సి వస్తుందని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. వారు తమ తప్పులకు మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. గోవాలోని మర్గావ్‌లో జరిగిన కాంగ్రెస్ గోయ్ రఖోన్ యాత్రలో రాహుల్ గాంధీ పాల్గొన్నారు. కాంగ్రెస్ శ్రేణులతో కలిసి 2కిలోమీటర్లు పాదయాత్ర చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించిన రాహుల్ జ్ఞానేశ్ కుమార్ ఓట్ల చోరీకి పాల్పడుతుంటే మోదీ, అమిత్ షా ఆయనకు వెన్నుదన్నుగా నిలుస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ రాజ్యాంగాన్ని పరిరక్షించే శక్తి అని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మోదీ, షా, జ్ఞానేశ్ కుమార్‌లను వదిలిపెట్టేది లేదని రాహుల్ గాంధీ తేల్చిచెప్పారు. "ఓటు చోరీ విషయంలో ఇక ఎలాంటి సందేహాలకు తావులేదు. మోదీ తెరవెనుక ప్రణాళికలు రచిస్తే, అమిత్ షా వాటిని నిర్వహిస్తున్నారు. సీఈసీ అమలు చేస్తున్నారు. మోదీ, అమిత్ షా, జ్ఞానేశ్ కుమార్ మా నుంచి తప్పించుకోలేరు. రాజ్యాంగాన్ని పరిరక్షించే బాధ్యత కాంగ్రెస్‌పై ఉంది. నాపై 45కు పైగా పరువునష్టం కేసులు ఉన్నాయి. వాటిలో మోదీ, అమిత్ షాలకు సంబంధించిన వ్యక్తులు దాఖలు చేసిన కేసులే ఉన్నాయి. అయితే, ప్రధానమంత్రి ఓటు చోరీకి పాల్పడ్డారని నా ఆరోపణపై ఇప్పటివరకు కేసు నమోదు కాలేదు. ఈ అంశంపై కేసు పెడితే అది పూర్తిస్థాయి న్యాయపరమైన వ్యవహారంగా మారుతుందనే భయంతోనే వెనుకడుగు వేస్తున్నారు. మధ్యప్రదేశ్, హరియాణా, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, బంగాల్?, అసోంలలో ఓటు చోరీ జరిగిందని ఆధారాలతో సహా నిరూపించాం. ప్రతిపక్షాలకు చెందిన ఓట్లను తొలగించడం, అధికార పార్టీకి అనుకూలంగా ఓట్లు చేర్చారు. ఓటర్లను ఒక జిల్లా నుంచి మరో జిల్లాకు మార్చారు. ఇతర రాష్ట్రాల నుంచి ఓటర్లను తీసుకురావడం వంటి అక్రమాలు జరిగాయి. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలి. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడే బాధ్యత మాపై ఉంది"

**'అదానీ, అంబానీలకు ప్రయోజనాలు'**

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కొందరు పారిశ్రామికవేత్తలకు అనుకూలంగా వ్యవహరిస్తోందని రాహుల్ ఆరోపించారు. గౌతమ్ అదానీ, ముఖేశ్ అంబానీలకు మేలు చేకూర్చేలా మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, భూములు, ఇతర ఆర్థిక అవకాశాలను కట్టబెడుతున్నారని విమర్శించారు. ప్రతిఫలంగా ఆయా పారిశ్రామికవేత్తలు ప్రభుత్వానికి ప్రచారం కల్పిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం కొందరు బిలియనీర్లకు డబ్బు, కాంట్రాక్టులు, భూములు అందిస్తూ, వారి ద్వారా రాజకీయ ప్రచార ప్రయోజనాలు పొందుతోందని వ్యాఖ్యానించారు. దేశంలో ప్రభుత్వ వ్యవస్థ పనిచేస్తున్న తీరుపై ప్రశ్నలు లేవనెత్తారు.

**'గోవాలో భూములు లాక్కుంటున్నారు'**

గోవాలో రైతులు, పేదలకు చెందిన భూములను ప్రభుత్వం లాక్కొని బయటి వ్యక్తులకు అప్పగిస్తోందని రాహుల్ గాంధీ ఆరోపించారు. ప్రాంతీయ మాస్టర్ ప్లాన్ రద్దు నేపథ్యంలో ప్రభుత్వానికి సన్నిహితులైన వారికి భూములు కట్టబెట్టే పరిస్థితులు ఏర్పడ్డాయని విమర్శించారు. రాష్ట్ర సహజ సంపద, సాంస్కృతిక వారసత్వాన్ని ఆర్థిక ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటున్నారని ఆరోపించారు. దేశంలో అత్యధిక నిరుద్యోగం ఉన్న రాష్ట్రంగా గోవా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. ఉపాధి అవకాశాలు లేక యువత విదేశాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఉద్యోగ కల్పన వ్యవస్థను బీజేపీ ప్రభుత్వం దెబ్బతీసిందని విమర్శించారు. గతంలో నరేంద్ర మోదీ హయాంలో గుజరాత్ నమూనా గురించి మాట్లాడేవారని, ఇప్పుడు గోవాలో అవినీతి నమూనా కనిపిస్తోందని వ్యాఖ్యానించారు

**'యువతను వెలివేసే వ్యవస్థ'**

దేశంలోని విద్యా వ్యవస్థపై కూడా రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. డబ్బు అధికారం లేనివారిని, ఆంగ్లంలో మాట్లాడలేని వారిని ప్రస్తుత వ్యవస్థ పక్కన పెడుతోందని విద్యార్థులతో తన సంభాషణకు సంబంధించిన వీడియోను ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్నారు. లక్షలాది మంది భారతీయ యువతకు విద్యా అవకాశాలు దక్కకుండా చేసే విధానాన్ని విద్యా వ్యవస్థగా పిలవలేమని వ్యాఖ్యానించారు.

# మా తీర్పు కాగితాలకే పరిమితం కావాలా?



రుతుక్రమ ఆరోగ్యాన్ని (బహిష్టు పరిశుభ్రత) ప్రాథమిక హక్కులో భాగంగా గుర్తిస్తూ ఇచ్చిన తీర్పు అమలుపై రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు స్పందించకపోవడంపై సుప్రీం కోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కేంద్ర ప్రభుత్వం కోరినప్పటికీ ఇప్పటివరకు అవసరమైన వివరాలు అందించకపోవడంపై ప్రశ్నించింది. తదుపరి విచారణ నాటికి కూడా స్పందించకపోతే, ఆయా రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులకు కోర్టు ధిక్కరణ నోటీసులు జారీ చేస్తామని హెచ్చరించింది. జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ ఆర్ మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం అక్టోబర్ 13న ఈ అంశంపై విచారించింది. బహిష్టు ఆరోగ్యానికి సంబంధించిన ప్రాథమిక హక్కు తీర్పు కేవలం కాగితాలకే పరిమితం కాకూడదని స్పష్టం చేసింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 జీవించే హక్కు, వ్యక్తిగత స్వేచ్ఛకు రక్షణ కల్పిస్తుందని ధర్మాసనం గుర్తుచేసింది. రుతుక్రమ పరిశుభ్రత, ఆరోగ్యం కూడా ఈ హక్కులో భాగమని సుప్రీం కోర్టు ఇప్పటికే ప్రకటించిందని తెలిపింది. సెప్టెంబర్ 1న ఇచ్చిన ఆదేశాల్లో తీర్పులో ప్రస్తావించిన లోపాల్ని పరిశీలించి, వాటిపై తీసుకున్న చర్యల వివరాల్ని తదుపరి విచారణకు సమర్పించాలని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను ఆదేశించినట్లు బెంచ్ గుర్తుచేసింది. అయినా కేంద్రం కోరిన సమాచారం ఇవ్వకపోవడంపై కోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. కోర్టు తీర్పులో చెప్పిన అంశాలు కేవలం కాగితాలపైనే ఉంటే, ఈ ప్రాథమిక హక్కును కేంద్రం, రాష్ట్రాలు ఎలా అమలు చేస్తాయని ప్రశ్నించింది.

**తీర్పు ప్రాముఖ్యతను అర్థం చేసుకోండి- డిసెంబర్ 14 డెడ్‌లైన్**

కేంద్ర ప్రభుత్వం తరఫున హాజరైన అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటి- ఈ అంశాన్ని కేంద్రం తీవ్రంగా పరిగణిస్తోందని, తీర్పు అమలు తీరుపై వివరాలు ఇవ్వాలని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్ని కోరినట్లు తెలిపారు. అయితే ఇప్పటివరకు స్పందన రాలేదని ఆమె కోర్టుకు వివరించారు. దీనిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ధర్మాసనం- కేంద్రం కోరినా రాష్ట్రాలు ఎందుకు స్పందించడం లేదో అర్థం కావడం లేదని వ్యాఖ్యానించింది. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు తమ తీర్పు ప్రాముఖ్యతను గుర్తించాయని భావిస్తున్నట్లు తెలిపిన ధర్మాసనం- ఆయా రాష్ట్రాలు తీసుకున్న చర్యలకు లిఖితపూర్వక వివరాలు సేకరించాలని కేంద్రాన్ని ఆదేశించింది. తదుపరి విచారణ సమయంలోనూ కొన్ని రాష్ట్రాలైనా స్పందించలేదని కేంద్రం చెబితే, సంబంధిత రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులకు కోర్టు ధిక్కరణ నోటీసులు జారీ చేస్తామని హెచ్చరించింది. చివరిసారిగా అవకాశం ఇస్తూ కేసు విచారణను డిసెంబర్ 14 కు వాయిదా వేసింది. 'మేం తీర్పులో చెప్పిన విషయాలు కేవలం కాగితాలకే పరిమితమైతే, కేంద్రం, రాష్ట్రాలు ఈ ప్రాథమిక హక్కును చిన్నారి బాలికలకు ఎలా అందిస్తాయి? సుదూర ప్రాంతాల్లో రుతుస్రావ పరిశుభ్రత సదుపాయాలు లేక చదువుకు దూరమవుతున్న వేలాది మంది బాలికల సంక్షేమం కోసం ఈ తీర్పు ఇచ్చామని గుర్తించాలి.' అని సుప్రీంకోర్టు తెలిపింది.

**పాఠశాలల్లో బాలికల సమస్యలపై దృష్టి**

రుతుక్రమ పరిశుభ్రత సమస్యల కారణంగా, సరైన సదుపాయాలు లేనందున ముఖ్యంగా మారుమూల ప్రాంతాల్లోని బాలికలు చదువును మధ్యలోనే మానేస్తున్నారని సుప్రీం కోర్టు పేర్కొంది. అలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చూడటమే తీర్పు ప్రధాన ఉద్దేశాల్లో ఒకటని తెలిపింది. సెప్టెంబర్ 1న ఇచ్చిన ఆదేశాల్లో పాఠశాలల్లో బాలురు, బాలికలకు వేర్వేరుగా ఉండే మరుగుదొడ్లు ఎన్ని ఉన్నాయనే దానితో పాటు, అవి సరిగా ఉన్నాయా లేదా అనే అంశంపై దృష్టి పెట్టాలని స్పష్టం చేసింది. ఇంకా మరుగుదొడ్లకు నీటి సౌకర్యం సరిగా ఉందా లేదా, బాలికలకు ప్రైవసీ, సులభంగా అక్కడికి చేరుకునే సౌకర్యాలు ఉన్నాయో లేదో పరిశీలించాలని ఆదేశించింది. దేశవ్యాప్తంగా ఉన్న పాఠశాలల్లో బాలబాలికలకు విడివిడిగా నీటి సదుపాయం కలిగిన 30458 మరుగుదొడ్లను ఇప్పటికే నిర్మించామని కేంద్ర ప్రభుత్వం గతంలోనే అత్యున్నత న్యాయస్థానానికి తెలియజేసింది. ఇంకా 4236 మరుగుదొడ్ల నిర్మాణం తుది దశలో ఉందని పేర్కొంది. ఇక అంతకుముందు ఈ ఏడాది జనవరి 30న కీలక తీర్పులో కూడా సుప్రీం కోర్టు పలు ఆదేశాలు జారీ చేసింది. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లు అన్నింట్లోనూ నీటి సౌకర్యంతో కూడిన, వేర్వేరు మరుగుదొడ్లు ఉండాలని స్పష్టం చేసింది. అలానే ప్రతి పాఠశాలలో బాలికలకు శానిటరీ న్యాప్‌కిన్లను ఉచితంగా అందించాలని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను ఆదేశించింది. వీటి అమలు తీరుపైనే రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి వివరాలు కోరింది.

## సీఈసీని ఎవరూ కాపాడలేరు

రాజకీయ పార్టీలకు డిజిటల్, ప్రింట్ రూపాల్లో చదవగలిగే (రీడబుల్), శోధించగలిగే (సర్చబుల్) రూపాల్లో ఓటర్ల జాబితాలను అందించాలని ఎన్నికల సంఘం నిర్ణయించడంపై కాంగ్రెస్ పార్టీ స్పందించింది. ఓట్ల దొంగలకు వ్యతిరేకంగా దేశమంతా రోడ్లపైకి వచ్చి పోరాడినదానికి ఫలితంగానే ఈ విజయం దక్కిందని కాంగ్రెస్ ఆదివారం వ్యాఖ్యానించింది. ఇదే సమయంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ సీఈసీ జ్ఞానేశ్ కుమార్ వెంటనే తన పదవి నుంచి తప్పుకోవాలని, ఇంకా వివాదాస్పద ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను తక్షణమే నిలిపి వేయాలన్న తమ డిమాండ్లను పార్టీ మరోసారి గట్టిగా వినిపించింది. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, కమ్యూనికేషన్స్ ఇన్‌ఛార్జ్ జైరాం రమేశ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. గత రెండు సంవత్సరాలుగా లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ- ఎన్నికల సంఘాన్ని ఓటర్ల జాబితాలను సెర్చ్ చేయగలిగే రూపంలో అన్ని రాజకీయ పార్టీలకు అందించాలని నిరంతరం కోరుతున్నారని జైరాం రమేశ్ గుర్తుచేశారు. 2018లో మధ్యప్రదేశ్‌లో లక్షలాది బోగస్ ఓటర్లను కాంగ్రెస్ గుర్తించిన తర్వాత ఎన్నికల సంఘం సెర్చ్ చేయగలిగే ఓటర్ల జాబితాలను అందించడం పూర్తిగా నిలిపివేసిందని ఆయన ఆరోపించారు. అప్పటి నుంచి 8 ఏళ్ల పాటు తాము డిమాండ్లు చేస్తున్నా, వాటిని పట్టించుకోవడం లేదని, దీని వల్లనే ఓట్ చోరీకి అవకాశం ఏర్పడిందని విమర్శించారు.

**ఓటర్ల జాబితాలపై ఈసీ కీలక నిర్ణయం**

2026, అక్టోబర్ 15న ఎన్నికల సంఘం కీలక ఆదేశాలు జారీ చేసిందని జైరాం రమేశ్ తెలిపారు. రెండేళ్ల విరామం తర్వాత 17 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో తిరిగి ప్రారంభమైన ఓటర్ల జాబితా స్పెషల్ సమ్మరీ రివిజన్ ప్రక్రియ కోసం రాజకీయ పార్టీలకు సెర్చ్ చేయగలిగే రూపంలో ఓటర్ల జాబితాలను అందించాలని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. దేశవ్యాప్తంగా ఓట్ల చోరీకి వ్యతిరేకంగా ప్రజలు నిరసనలు తెలియజేస్తున్న నేపథ్యంలోనే ఈసీ నుంచి ఈ ప్రకటన వచ్చిందని వ్యాఖ్యానించారు. ప్రతిసారీ ఓట్ల చోరీ ఆరోపణలు బయటపడినప్పుడు కేంద్ర ప్రభుత్వం ఏదో ఒక కొత్త విధానాలను అనుసరిస్తోందని జైరాం రమేశ్ విమర్శించారు. చదవగలిగే ఓటర్ల జాబితాలను నిలిపివేయడం, నకిలీ ఓటర్లను చేర్చడం, సర్ ప్రక్రియ వంటివి ఈ కోవలోకే వస్తాయని స్పష్టం చేశారు. ఈసారి మాత్రం అలా కుదరదని హెచ్చరించారు.

**రిస్క్‌లో 13 కోట్లకుపైగా ఓట్లు- సీఈసీ తప్పుకోవాల్సిందే**

ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా సూచనల మేరకు నడుచుకుంటూ జ్ఞానేశ్ కుమార్ ఎన్నికల సంఘంపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని దెబ్బతీశారని జైరాం రమేశ్ ఈ సందర్భంగా ఆరోపించారు. ఆయన ఎట్టి పరిస్థితుల్లోనూ తన పదవి నుంచి తప్పుకోవాల్సిందేనని డిమాండ్ చేశారు. సీఈసీ రాజీనామాతోనే సమస్య పరిష్కారం కాదని, ఎన్నికల సంఘం వ్యవస్థను, దాని ఐటీ వ్యవస్థను కూడా సమూలంగా పునర్వ్యవస్థీకరించాలనేదే కాంగ్రెస్ డిమాండ్ అని వెల్లడించారు. సర్ ప్రక్రియ వల్ల సుమారు 13 కోట్ల మందికిపైగా భారతీయుల ఓటు హక్కు ప్రమాదంలో పడిందని రమేశ్ పేర్కొన్నారు. అందుకే ఈ ప్రక్రియను వెంటనే నిలిపివేయాల్సిందిగా కోరారు.

**17 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎస్ఎస్ఆర్**

మరోవైపు ఎన్నికల సంఘం ఇటీవల 17 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ప్రతి ఏటా నిర్వహించే ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ (రూా=) చేపట్టాలని నిర్ణయించింది. ఎస్ఐఆర్‌తో దీనికి సంబంధం లేదు. వచ్చే ఏడాది ప్రారంభంలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న రాష్ట్రాలు కూడా ఇందులో కొన్ని ఉన్నాయి. ఈ ప్రాంతాల్లో ఓటరు జాబితా మార్పు చేర్పులు చేసి తుది జాబితాను జనవరి 4న ప్రచురించనున్నారు. ఎస్ఎస్ఆర్ అనేది ఎన్నికల సంఘం ఏటా నిర్వహించే సాధారణ ప్రక్రియ అని ఒక సీనియర్ అధికారి వివరించారు. ముఖ్యంగా ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల్లో దీనిని చేపడతారని తెలిపారు. ఈ 17 రాష్ట్రాలు, యూటీల్లో సర్ ప్రకియ ఇప్పటికే పూర్తయిందని చెప్పుకొచ్చారు. ఈ ఎస్ఎస్ఆర్ ప్రక్రియలో భాగంగానే తొలిసారిగా రాజకీయ పార్టీలకు డ్రాఫ్ట్, తుది ఓటర్ల జాబితాలను చదవగలిగే రూపంలో హార్డ్ కాపీలు, సాఫ్ట్ కాపీల రూపంలో అందించనుంది ఈసీ. ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల్లో అభ్యర్థులకు కూడా ఈ జాబితాల్ని అందించాలని నిర్ణయించింది.

## భారత్‌లో 11 లక్షలకుపైగా ఉపాధ్యాయులు కొరత

ప్రపంచవ్యాప్తంగా నాణ్యమైన విద్యను అందించడంలో ఉపాధ్యాయుల కొరత ప్రధాన అడ్డంకిగా మారుతోంది. ఐక్యరాజ్యసమితి నిర్దేశించిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాల ప్రకారం 2030 నాటికి పిల్లలందరికీ ప్రాథమిక, మాధ్యమిక విద్యను అందించడం, తక్కువ ఖర్చులో ఉన్నత విద్యను కల్పించడం, ఉపాధి అవకాశాలకు అవసరమైన నైపుణ్యాలను అందించాలి. అయితే యునెస్కో ఇటీవల విడుదల చేసిన 'గ్లోబల్ రిపోర్ట్ ఆన్ టీచర్స్' నివేదిక ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ఉపాధ్యాయుల కొరత ఈ విద్యావ్యవస్థను కుదిపేస్తోంది. ప్రీ ప్రైమరీ నుంచి సెకండరీ స్థాయి వరకు ప్రతి చిన్నారికి మెరుగైన విద్య అందించాలంటే 2030 నాటికి మరో 5 కోట్ల మంది ఉపాధ్యాయులు అవసరం అని నివేదికలో వెల్లడించింది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా సుమారు 10.7 కోట్ల మంది ఉపాధ్యాయులు పనిచేస్తుండగా, ప్రతి ఇద్దరు ఉపాధ్యాయులకు అదనంగా మరో ఉపాధ్యాయుడు అవసరమయ్యే పరిస్థితి ఉందని నివేదిక పేర్కొంది.

**ఉపాధ్యాయుల నియామకానికి ఏటా రూ.10.14 లక్షల కోట్లు**

ఉపాధ్యాయుల కొరతను అధిగమించడానికి కొత్త నియామకాలు చేపట్టడం, ఖాళీలను భర్తీ చేయడం, వేతనాలు చెల్లించడం వంటి వాటికి భారీగా నిధులు అవసరం అవుతాయని యునెస్కో నివేదిక తెలిపింది. 2030 నాటికి విద్య లక్ష్యాల్ని చేరుకోవాలంటే ప్రపంచవ్యాప్తంగా ఏటా సుమారు రూ. 10.14 లక్షల కోట్ల నిధులు అవసరం అని అంచనా వేసింది. ఉపాధ్యాయుల కొరత కారణంగా ప్రస్తుతం ఆ వృత్తిలో ఉన్న వారిపై పనిభారం పెరుగుతోంది. దీని వల్ల విద్యార్థులపై వ్యక్తిగత శ్రద్ధ తగ్గడం, బోధనలో నాణ్యత దెబ్బతినడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయి. పేద దేశాలు, ముఖ్యంగా సబ్-సహారా ఆఫ్రికా ప్రాంతంలో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉందని యునెస్కో నివేదిక వెల్లడించింది. నైజీరియా, ఘనా, కాంగో రిపబ్లిక్, కామెరూన్, కెన్యా, జింబాబ్వే, మొజాంబిక్, జాంబియా వంటి దేశాలతో కూడిన సబ్ సహారా ఆఫ్రికా ప్రాంతంలో ప్రాథమిక విద్యకు 2030 నాటికి అత్యధికంగా 43.91 లక్షల మంది ఉపాధ్యాయులు అవసరం అవుతారని అంచనా వేసింది. ఇంకా మయన్మార్, ఇండోనేసియా, మలేసియా వంటి దేశాలు ఉన్న ఆగ్నేయాసియా ప్రాంతంలో మరో 30.50 లక్షల మంది ఉపాధ్యాయులు అవసరమని పేర్కొంది.

**సెకండరీ ఎడ్యుకేషన్‌కు 3.11 కోట్ల మంది కొత్త టీచర్లు**

9, 10 తరగతుల విద్యార్థులకు మెరుగైన విద్య అందించడానికి ప్రపంచవ్యాప్తంగా 2030 నాటికి సుమారు 3.11 కోట్ల మంది కొత్త ఉపాధ్యాయులు అవసరమవుతారని నివేదిక తెలిపింది. ఈ సెకండరీ విద్యకు సంబంధించి సబ్ సహారా ఆఫ్రికా దేశాలకు 1.06 కోట్ల మందికిపైగా ఉపాధ్యాయులు అవసరం. భారత్‌తో పాటు ఇతర దేశాలు ఉన్న దక్షిణాసియాకు 67.16 లక్షల మంది, మధ్య ఆసియాకు 6.51 లక్షల మంది కొత్త ఉపాధ్యాయులు అవసరం అని అంచనా వేసింది. కొత్తగా నియమించాల్సిన ఉపాధ్యాయుల్లో 58 శాతం మంది ఇప్పటికే వృత్తిలో ఉన్న వారు ఉద్యోగాలు వదిలి వెళ్లడం వల్ల ఏర్పడే ఖాళీలను భర్తీ చేసేందుకే అవసరం అవుతాయని యునెస్కో తెలిపింది. తక్కువ వేతనాలు, అధిక పనిభారం, వృత్తిపరంగా తగినంత గౌరవం లేకపోవడం వంటి అంశాలు ఉపాధ్యాయులు ఉద్యోగాలు వదిలివెళ్లడానికి కారణాలుగా నివేదిక ప్రస్తావించింది. 2024లో ఒక సర్వే ప్రకారం ప్రపంచంలోని 75 శాతం దేశాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల్లో 40 శాతం కంటే తక్కువ మంది మాత్రమే తమ వృత్తికి సమాజంలో గౌరవం ఉందని భావిస్తున్నారు. వృత్తికి గౌరవం లభిస్తున్నప్పుడు ఉపాధ్యాయులు వచ్చే ఐదేళ్లలో ఉద్యోగాన్ని వదిలే అవకాశం 10 శాతానికిపైగా తగ్గుతుందని నివేదిక పేర్కొంది. వివిధ దేశాల్లో ఉపాధ్యాయులకు అందుతున్న నెలవారీ వేతనాల్ని కూడా యునెస్కో రిపోర్ట్ పోల్చింది. 2015 డాలర్ విలువ ఆధారంగా, 2023 గణాంకాల ప్రకారం ఖతార్‌లో ఉపాధ్యాయులకు నెల జీతం సుమారు రూ. 97,164 గా ఉంది. నేపాల్‌లో ఇది రూ. 26321 గా ఉంది. భారత్‌కు సంబంధించి 2019 డేటా ప్రకారం ఉపాధ్యాయుల సగటు నెల వేతనం రూ. 25,232 గా ఉంది. ఇక్కడ కూడా 40 శాతం దేశాల్లో ఉపాధ్యాయులకు వారి అర్హతలకు తగిన వేతనాలు అందట్లేదని నివేదిక గుర్తించింది.

**భారత్‌లో 11 లక్షలకుపైగా ఉపాధ్యాయుల కొరత**

భారత్‌లోని స్కూళ్లలో ప్రీ ప్రైమరీ నుంచి 12వ తరగతి వరకు 11 లక్షలకుపైగా ఉపాధ్యాయుల కొరత ఉందని యునెస్కో గత నివేదిక తెలిపింది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఈ సమస్య తీవ్రంగా ఉందని తెలిపింది. యూపీ, మధ్యప్రదేశ్, బిహార్, రాజస్థాన్, కర్ణాటక రాష్ట్రాల్లో టీచర్ల కొరత ఎక్కువగా ఉన్నట్లు వివరించింది.

# ప్రజాస్వామ్యాన్ని కాపాడండి

-మొదటిపేజీ తరువాయి

తానెప్పుడూ చూడలేదని అన్నారు. ఎన్నికల ప్రక్రియ మొత్తం కేంద్ర బలగాల పర్యవేక్షణలో, సీసీటీవీ కెమెరాల నిఘాలో జరిపేలా చూడాలని గవర్నర్‌ను కోరినట్లు తెలిపారు. వైసీపీ అభ్యర్థులను నామినేషన్ కేంద్రాల్లోకి వెళ్లకుండా అడ్డుకుంటున్నారని, అదే సమయంలో టీడీపీ మద్దతుదారులను లోపలికి అనుమతించి దాడులు చేయిస్తున్నారని గవర్నర్‌కు వివరించినట్లు చెప్పారు. ఈ అరాచకాలకు పోలీసులు కూడా అధికారపక్షానికే మద్దతుగా నిలుస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలోని 8 ప్రాంతాల్లో ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదని, మరో 19 చోట్ల కేవలం 36 శాతం నామినేషన్లు మాత్రమే దాఖలయ్యాయని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకో 8 ప్రాంతాల్లో వైసీపీ అభ్యర్థుల నామినేషన్ పత్రాలను చించివేశారని తెలిపారు. పులివెందులలో 36 వార్డులకు గాను కేవలం 19 నామినేషన్లు మాత్రమే దాఖలు కావడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోందన్నారు. నామినేషన్ కేంద్రాల వద్ద వైసీపీ ఎంపీలు అవినాశ్ రెడ్డి, మిథున్ రెడ్డి, గురుమూర్తి పట్ల వ్యవహరించిన తీరు, అభ్యర్థులపై పోలీసుల కాల్పులు, తప్పుడు కేసులు బనాయించడం వంటి అంశాలను కూడా గవర్నర్ దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. క్రియాశీలకంగా ఉన్న వైసీపీ కార్యకర్తలను భయపెట్టేందుకు బైండోవర్ కేసుల కుట్ర జరుగుతోందని జగన్ ఆరోపించారు. "ఓటమి భయంతోనే చంద్రబాబు ఇలాంటి అప్రజాస్వామిక చర్యలకు పాల్పడుతున్నారు. పోటీ చేయాలనుకునేవారికి అవకాశం ఇవ్వకపోవడం ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ. దీనిపై న్యాయపరమైన మార్గాలతో సహా అన్ని అవకాశాలను అన్వేషిస్తాం" అని స్పష్టం చేశారు. పార్టీ శ్రేణులు ధైర్యంగా పోరాడాలని, త్వరలోనే పరిస్థితులు మారతాయని ఆయన



పిలుపునిచ్చారు.

### ఈసీల నియామకంపై తప్పుచేశాం: పశ్చాత్తాపం వ్యక్తం చేసిన జగన్

కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ), ఇతర కమిషనర్ల నియామకం కోసం కేంద్ర ప్రభుత్వం 2023లో తీసుకొచ్చిన చట్టానికి అప్పట్లో మద్దతివ్వడం తాము చేసిన పెద్ద తప్పిదమని, అందుకు ఇప్పుడు చింతిస్తున్నామని జగన్ విచారం వ్యక్తం చేశారు. అధికారంలో ఉన్న పార్టీయే ఎన్నికల కమిషనర్లను నియమించే ప్రక్రియను నియంత్రించకూడదని, ఈ విధానంపై ఇప్పుడు పశ్చాత్తాపం చెందుతున్నామని ఆయన అన్నారు. అంతకుముందు ఎస్ఈసీ అనిల్ పునేతాను కలిసిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ జగన్ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్రంలో అయినా, రాష్ట్రంలో అయినా ఎన్నికల కమిషనర్లను అధికార పార్టీ నామినేట్ చేయకూడదని జగన్ స్పష్టం చేశారు. "గతంలో కేంద్రంలో అధికార పార్టీయే ఎన్నికల కమిషనర్‌ను నామినేట్ చేసే విధానానికి వైసీపీ మద్దతు ఇచ్చింది. కానీ ఆ రోజు మేము చేసిన తప్పుకు ఇప్పుడు బాధపడుతున్నాం" అని ఆయన పేర్కొన్నారు. "పరీక్ష రాసే విద్యార్థే తనకు ఇన్విజిలేటర్‌ను నియమించుకున్నట్లుగా ఈ విధానం ఉంది. ఎంత నిజాయతీపరుడైన అధికారి అయినా, నియామకం నిష్పక్షపాతంగా జరగనప్పుడు విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తుంది" అని జగన్ అభిప్రాయపడ్డారు. ప్రస్తుత నియామక పద్ధతిలో లోపాలున్నాయని జగన్ వివరించారు. ఈ విధానంలో ప్రధానమంత్రి, ఆయన నామినేట్ చేసిన మరో మంత్రికి రెండు ఓట్లు, ప్రతిపక్ష నేతకు ఒక ఓటు ఉంటుందని, దీంతో ప్రభుత్వానికి అనుకూలమైన వ్యక్తే కమిషనర్‌గా నియమితులవుతారని తెలిపారు. ఈ వ్యవస్థలో ఉన్న లోపాన్ని తాము తప్పు చేసిన తర్వాతే గ్రహించామని అన్నారు. ఎన్నికల వ్యవస్థ విశ్వసనీయతను కాపాడటానికి పాత పద్ధతినే పునరుద్ధరించాలని, భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ), ప్రధానమంత్రి, ప్రతిపక్ష నేతతో కూడిన కమిటీ ద్వారానే ఈసీలను నియమించాలని ఆయన డిమాండ్ చేశారు. కమిటీలో సీజేఐ ఉండటం వల్ల నియామక ప్రక్రియ నిష్పక్షపాతంగా ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్ఈసీ) నియామకంలో కూడా ఇదే తరహా సంస్కరణలు తీసుకురావాలని జగన్ కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు లేదా టీడీపీ ప్రభుత్వం ఎస్ఈసీని నియమించకూడదని ఆయన స్పష్టం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులు నామినేషన్లు వేయకుండా అధికార టీడీపీ కూటమి అడ్డుకుంటోందని ఆరోపిస్తూ, రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేతాను కలిసి ఫిర్యాదు చేసిన అనంతరం జగన్ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుత ఎస్ఈసీని ముఖ్యమంత్రి చంద్రబాబే నియమించారని, ఆయన ఆదేశాల మేరకే ఎస్ఈసీ పనిచేస్తున్నారని జగన్ ఆరోపించారు.

# ముంచుకొస్తున్న ఎల్‌నినో ముప్పు

ఎల్‌నినో తెలంగాణ రాష్ట్రంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతోంది. ఇటీవల కాలంలో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో జలాశయాల్లోని భూగర్భ జలాలు క్రమంగా అడుగంటుతున్నాయి. సాధారణంగా వేసవిలో తలెత్తే నీటి సమస్య ఇప్పుడే ముంచుకొస్తోంది. రాబోయే రోజుల్లో ఈ సమస్య మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందనే అంచనాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఉన్న పరిమితమైన నీటి వనరులను అవసరం మేరకు మాత్రమే వాడుకుని, నీటి వృథాను అరికట్టడం ద్వారా మాత్రమే ఈ గడ్డు పరిస్థితి నుంచి బయట పడగలం. ప్రభుత్వం సరఫరా చేస్తున్న తాగునీటిని ఇతర అవసరాలకు వాడొద్దని నిపుణులు సూచిస్తున్నారు.



**ఇతర పనులకు శుద్ధిచేసిన మురుగు జలాలు**

తాగునీటేతర అవసరాల కోసం శుద్ధిచేసిన మురుగు జలాలను వినియోగించాలని నిపుణులు సూచిస్తున్నారు. హైదరాబాద్ నగరం సహా ఇతర ప్రధాన నగరాల్లో అత్యాధునిక విధానాలతో మురుగునీటిని శుద్ధి చేస్తున్నారు. వాహనాలు, ఇంటి పరిసరాల శుభ్రత, గార్డెనింగ్ తదితర అవసరాల కోసం శుద్ధిచేసిన మురుగు జలాలను ఉపయోగించాలి.

**ఇలా చేయకండి!**

ొంతమంది కార్లు, బైక్?లు శుభ్రం చేసేందుకు కుళాయి నుంచి వచ్చే పైపులను వాడుతుంటారు. దీనివల్ల అధికంగా నీరు వృథా అవుతుంది. అందువల్ల తడివస్త్రంతో కారు శుభ్రం చేసుకోవడం మంచిది. బకెట్‌లో నీటిని వినియోగించి తడిగుడ్డతో శుభ్రంచేస్తే 20 లీటర్లు, అంతకంటే తక్కువ నీటితోనే సరిపెట్టేందుకు అవకాశం ఉంటుంది. వాహనాలను పైపుతో కడగటం కారణంగా వాటి మూలల్లో నీరు నిలిచిపోయి తుప్పుపట్టే అవకాశం ఉంది. ఫలితంగా వాటి జీవితకాలం కూడా తగ్గిపోతుంది. నేరుగా నీటితో శుభ్రం చేయాల్సివస్తే ప్రెషర్ (పవర్) వాషర్ లేదా వాటర్ స్ప్రే ఉన్న హోస్ పైపును వాడాలి.

**షవర్ స్నానాలు వద్దు**

షవర్‌తో స్నానం చేయడం వల్ల కూడా అధికంగా నీరు వృథా అవుతుంది. అందువల్ల బక్?ట్?నే ఉపయోగించి స్నానం చేయడం మంచిది. షవర్‌తో స్నానం చేస్తే 100 లీటర్ల నీరు వృథా అవుతుంది.అదే బకెట్ అయితే కొంచెం నీరు సరిపోతాయి.

స్నానం చేసేందుకు టబ్‌లు వాడటం వల్ల కూడా అధికంగా నీరు వినియోగం అవుతాయి. దీనివల్ల నీరు ఎక్కువగా వృథా అవుతాయి.

నడకబాటలు, ఇంటి ఆవరణను శుభ్రం చేసేందుకు పైపులతో నీళ్లు కొట్టడం కంటే, మగ్?లు వాడి చిలకరించడం మంచిది. కుళాయి నీరు పట్టేటప్పుడు ఇంట్లోని బిందులు, పాత్రల్లో ఉన్న పాత నీరును వృథాగా పారవేయొద్దు. వాటిని మొక్కలకు పోయడం లేదా తాగునీటేతర అవసరాలకు వాడుకోవడం మంచిది. షేవింగ్ చేసుకునేటప్పుడు, బ్రష్, చేతులు శుభ్రపరుచుకునేందుకు ట్యాప్?ను తెరిచి అలానే వదిలేయకుండా మగ్?ను వినియోగించండి. తద్వారా వృథాను ఆపండి.

**నీటి వృథా వద్దు**

కూరగాయలు, పళ్లు కుళాయి కింద శుభ్రం చేయడం కంటే గిన్నెలో నీరు పోసి కడగండి.

మొక్కలకు ఉదయం పూట లేదా సాయంత్రం వేళల్లో మాత్రమే నీటిని పెట్టడం ఉత్తమం. ఎక్కువ విస్తీర్ణంలో ఉండే మొక్కలకు మల్చింగ్ చేసినట్లయితే తక్కువ నీటి వినియోగం ఉంటుంది. వాషింగ్ మెషిన్లతో దుస్తులు ఉతకడం మేలు. వీటిని ఉపయోగించడం వల్ల నీరు వృథా కాదు. డిష్ వాషర్లు తక్కువ నీటిని వినియోగించుకుంటాయి. చేతితో శుభ్రంచేసినట్లయితే 90 లీటర్లకుపైగా నీరు వినియోగం అయితే, డిష్‌వాషర్ 11 లీటర్ల నీటితో శుభ్రం చేస్తుంది. కొన్నిసార్లు కుళాయిలు, ఫ్లష్ ట్యాంకుల్లో లీకేజీ అవుతుంటాయి. లీకయ్యే కుళాయి ద్వారా రోజుకు సుమారు 100 లీటర్ల వరకు నీరు వృథా అవుతుంది.

# బీజేపీతో వైఎస్సార్‌సీపీ దోస్తీకి శాశ్వత ముగింపేనా?

**విజయవాడ :** కాక్రోచ్ జనతా పార్టీ కీలక నేతలు సౌరవ్ దాస్, అశుతోష్ రాంకాలల అరెస్టును తీవ్రంగా ఖండిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేసిన ట్వీట్ జాతీయ రాజకీయాల్లో, సోషల్ మీడియా వేదికల్లో ఊహించని ప్రకంపనలు సృష్టిస్తోంది. ఢిల్లీ వేదికగా కేంద్ర ప్రభుత్వ వైఖరిపై, ముఖ్యంగా ప్రధాని నరేంద్ర మోదీ యంత్రాంగం, కేంద్ర ఎన్నికల సంఘం తీరును సిజేపీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్న వేళ.. జగన్ నేరుగా ఆ పార్టీ నేతలకు సానుభూతి తెలపడమే కాకుండా, సిజేపీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కే, నేత అజింక్య షిండేలు ఆ ట్వీట్‌ను రీట్వీట్ చేస్తూ థ్యాంక్స్ చెప్పడం రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకుంది. ఎలక్షన్ సిస్టమ్‌పై జగన్ చేసిన ఘాటు వ్యాఖ్యలు, పరోక్షంగా మోదీ ప్రభుత్వపు ముందస్తు అరెస్టుల వైఖరిని ఎండగట్టడం ఆయన తాజా రాజకీయ వ్యూహానికి నిదర్శనంగా మారుతోంది.గతంలో ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత, విపక్షాల నిరసన తీరును ప్రస్తావిస్తూ పరిస్థితులు ఇలాగే ఉంటే మేం కూడా కాక్రోచ్‌లం అవుతాం అని జగన్ వ్యాఖ్యానించారు. ఇప్పుడు అదే కాక్రోచ్ జనతా పార్టీ జాతీయ స్థాయిలో బీజేపీకి, ప్రధాని నరేంద్ర మోదీకి వ్యతిరేకంగా తీవ్ర స్థాయిలో వీధిపోరాటాలు చేస్తుంటే జగన్ వారికి సంపూర్ణ అండగా నిలుస్తున్నారు. ఈ పరిణామం వైఎస్సార్‌సీపీ కేవలం తాత్కాలిక నిరసనలకు పరిమితం కాకుండా, కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వానికి వ్యతిరేకంగా బలమైన యాంటీ బేస్ ను నిర్మించుకోవడానికి మానసికంగా సిద్ధపడిందనే సంకేతాలను ఇస్తోంది.అయితే ఇక్కడే ఒక పెద్ద పొలిటికల్ వైరుధ్యం స్పష్టంగా కనిపిస్తోంది. ఒకవైపు ఏపీలో అధికారంలో ఉన్న టీడీపీ–జనసేన–బీజేపీ కూటమిని ఢీకొట్టడానికి జగన్ తీవ్రంగా శ్రమిస్తున్నారు. మరోవైపు జాతీయ స్థాయిలో బీజేపీతో వైరం



పెట్టుకోకుండా, కేంద్ర దర్యాప్తు సంస్థల కేసులు, ఢిల్లీ మద్దతు కోసం గతంలో వ్యూహాత్మక మౌనం పాటించేవారు. కానీ ఇప్పుడు నేరుగా మోదీ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్న, మోదీపై ఘాటు వ్యాఖ్యలు చేస్తున్న కాక్రోచ్ జనతా పార్టీకి నేరుగా మద్దతు ప్రకటించడం ద్వారా బీజేపీతో జగన్ బంధం ఇక పూర్తిగా తెగిపోయినట్లేనా అనే అనుమానాలు బలపడుతున్నాయి. బీజేపీ విషయంలో పరోక్షంగా సైలెంట్‌గా ఉంటూనే, బీజేపీని తీవ్రంగా ఎండగట్టే తీవ్రవాద నిరసన గ్రూపులకు మద్దతివ్వడం వల్ల వైఎస్సార్‌సీపీ నైతికతపై సొంత పార్టీ శ్రేణుల్లోనే అనిశ్చితి నెలకొంటోంది.ఈ వైఖరి వైఎస్సార్‌సీపీ రాజకీయ విశ్వసనీయతను ప్రశ్నించేలా చేస్తోందని భావిస్తున్నారు. అధికారం కోల్పోయిన తర్వాత ఓటు చోరీ, ఈవీఎంలు, కేంద్ర ఎన్నికల సంఘం పక్షపాతం అంటూ జగన్ వరుసగా గొంతు విప్పుతున్నారు. కానీ, ఏపీలో 2019లో వైఎస్సార్‌సీపీ 151 సీట్లు గెలిచినప్పుడు లేని లోపాలు, 2024లో ఓడిపోగానే ఎన్నికల వ్యవస్థలోనే లోపాలు ఉన్నాయంటూ జగన్ మాట్లాడటాన్ని బీజేపీ తీవ్రంగా తప్పుపడుతోంది. ఏపీ బీజేపీ నేతలు సైతం జగన్ వ్యాఖ్యలపై నిప్పులు చెరుగుతూ.. ఓడిపోతే వ్యవస్థ తప్పు, గెలిస్తే వ్యవస్థ ఒప్పా?" అంటూ ప్రశ్నిస్తున్నారు. సోషల్ మీడియాలో కూడా ఈ అంశంపై భిన్నమైన రాజకీయ చర్చ నడుస్తోంది. గతంలో కాక్రోచ్ జనతా పార్టీ నేత సౌరవ్ దాస్ స్వయంగా జగన్ కుటుంబానికి చెందిన భారతి సిమెంట్స్ , ఈడీ కేసులపై సంచలన ట్వీట్లు చేసిన అంశాలను నెటిజన్లు రీ–పోస్ట్ చేస్తున్నారు. గతంలో మిమ్మల్ని విమర్శించిన వారికే నేడు మద్దతు ఇస్తున్నారా? అంటూ నెటిజన్లు జగన్ ట్వీట్‌ను ప్రశ్నిస్తుంటే, మరొకవైపు వైఎస్సార్‌సీపీ మద్దతుదారులు మాత్రం ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాడే ఎవరికైనా తమ నాయకుడు అండగా నిలుస్తాడని రీ–ట్వీట్లు చేస్తున్నారు.కాక్రోచ్ జనతా పార్టీకి బహిరంగ మద్దతు ఇవ్వడం ద్వారా జగన్ మోహన్ రెడ్డి ఒక పెద్ద పొలిటికల్ గ్యాంబుల్ ఆడారని చెప్పవచ్చు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీతో ఉన్న సత్సంబంధాలను వదులుకుని, నేరుగా ఢిల్లీ స్థాయిలో విపక్షాల వైపు నిలబడే సంకేతాలు ఇవ్వడం వల్ల రాబోయే రోజుల్లో ఏపీ రాజకీయాల్లోనే కాక, జగన్‌పై ఉన్న వివిధ కేంద్ర దర్యాప్తు కేసుల్లోనూ పరిణామాలు వేగంగా మారే అవకాశం ఉంది. మరి జగన్ ఇకపై నేరుగా బీజేపీతోనే ఢీకొట్టేందుకు పూర్తిస్థాయిలో రంగంలోకి దిగుతారో లేక వ్యూహాత్మక వెనకడుగు వేస్తారో వేచి చూడాల్సిందే.

## ముగిసిన గడువు

-మొదటిపేజీ తరువాయి

కార్యాలయానికి వచ్చిన ఆయన నామినేషన్‌ను అధికారులు స్వీకరించలేదు. దీంతో వైఎస్సార్స్?పీ అభ్యర్థి నామనేషన్ వేయకండానే వెనుదిరిగారు.

**25 మంది కౌన్సిలర్ అభ్యర్థులు**

మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల తొలిరోజే ఘర్షణలు, హింసాత్మక ఘటనలతో అట్టుడికి అన్నమయ్య జిల్లా పుంగనూరు, రాయచోటిల్లో వైఎస్సార్సీపీ తరపున ఒక్క నామినేషన్ కూడా దాఖలవ్వలేదు. పుంగనూరులో కూటమి, సీపీఐ, ఎస్?పీఐ నేతలు నామినేషన్లు సమర్పించారు. రాయచోటిలో మున్సిపల్ ఛైర్మన్ స్థానానికి, వార్డు కౌన్సిలర్ పదవులకూ వైఎస్సార్సీపీ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయలేదు. అటు ప్రకాశం జిల్లా దర్శిలోనూ వైఎస్సార్సీపీ తరపున అభ్యర్థులెవరూ నామినేషన్లు వేయలేదు. సమయం మించిపోవడంతో వైఎస్సార్సీపీ ఛైర్మన్ అభ్యర్థి సహా 25 మంది కౌన్సిలర్ అభ్యర్థులు నామపత్రాలు సమర్పించకుండానే వెనుదిరిగారు. కడప మేయర్ స్థానానికీ అంతంత మాత్రంగానే నామినేషన్లు దాఖలయ్యాయి. కొన్ని డివిజన్లలో కేవలం తెలుగుదేశం అభ్యర్థులే నామినేషన్లు వేశారు. మెజారిటీ డివిజన్లలో పోటీ లేకపోవడంతో కడప కార్పొరేషన్ హస్తగతమైనట్లేని కూటమి అభ్యర్థులు, కార్యకర్తలు సంబరాల్లో మునిగితేలారు. "సాయంత్రం 3 గంటలకు నామినేషన్లు క్లోజ్ చేశాం. వేరే వాళ్లు 20 నిమిషాలు ఆలస్యంగా కార్యాలయానికి రావడంతో వారి నామినేషన్లు స్వీకరించలేదు. రూల్స్ ప్రకారమే నామినేషన్లు తీసుకోలేదు. దీంతో వారు నామనేషన్ వేయకండానే వెనుదిరిగారు."

## ఎన్నికల ప్రవర్తనా నియమావళి..
## ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు!

-మొదటిపేజీ తరువాయి

చర్చిలను ఎన్నికల ప్రచారానికి వేదికలుగా వాడరాదు. అభ్యర్థి ప్రజా జీవితానికి సంబంధం లేని వ్యక్తిగత విషయాలను ప్రస్తావించకూడదు. వాస్తవాలను నిర్ధారించుకోకుండా వ్యక్తిగత ఆరోపణలు చేయకూడదు. అభ్యర్థులకు వ్యతిరేకంగా వారి ఇంటి వద్ద ప్రదర్శనలు, పికెటింగ్‌లు చేయరాదు. ప్రైవేట్ ఆస్తులపై అనుమతి లేకుండా జెండా పెట్టడం, పోస్టర్లు అంటించడం, నినాదాలు రాయరాదు. అనుమతి తీసుకుంటే అందుకు సంబంధించిన కాపీని ఎన్నికల అధికారికి పంపించాలి. ఒక అభ్యర్థి లేదా రాజకీయ పార్టీ కార్యకర్తలు ఎగరేసిన జెండా లేదా అంటించిన పోస్టర్లను ఇతర అభ్యర్థులు, అతని అనుచరులు తొలగించకూడదు. పాడు చేయకూడదు. అవినీతి పద్ధతులు, నేరాలకు రాజకీయ పార్టీలు, అభ్యర్థులు దూరంగా ఉండాలి.

ప్రచురణకర్త పేరు, చిరునామా లేకుండా పోస్టర్లు, కరపత్రాలు, సర్క్యులర్లు, ఇతర పత్రాలు ముద్రించకూడదు. ఇతర పార్టీల, అభ్యర్థుల సమావేశాన్ని అడ్డుకోరాదు. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల లోపు ప్రచారం చేయటం నిషిద్ధం. పోలింగ్ స్టేషన్‌కు ఓటర్లను చేరవేసేందుకు వాహనాలు ఉపయోగించకూడదు. అనుమతులు లేకుండా సభలు, సమావేశాలు, ఊరేగింపులు చేయరాదు. ఊరేగింపులకు పోలీసుల నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాలి. ఉదయం 6 నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే అనుమతి తీసుకున్న లౌడ్‌స్పీకర్లను ఉపయోగించాలి. ఒకే ప్రాంతంలో ఒకే సమయంలో సభలు, సమావేశాలకు వేర్వేరు పార్టీలు అనుమతి కోరితే ముందు కోరిన వారికే ఇస్తారు.

## ప్రజల దృష్టి మళ్లించేందుకే రాష్ట్రపతి పాలన డిమాండ్

-మొదటిపేజీ తరువాయి

ఆడుతున్నారని పల్లా ఆరోపించారు. అక్రమాస్తుల కేసులో జగన్‌రెడ్డి 16 నెలల పాటు జైలులో ఉన్న విషయాన్ని, వివేకా హత్య కేసులో సీబీఐ ఎంపీ అవినాశ్‌రెడ్డిని అరెస్టు చేయడానికి వచ్చినప్పుడు 'గొడ్డలిపార్టీ' వ్యవహరించిన తీరును ప్రజలు ఇంకా మర్చిపోలేదని గుర్తుచేశారు. తమపై ఉన్న ఆరోపణలకు సమాధానం చెప్పకుండా, రాష్ట్రపతి పాలన అంటూ కొత్త నాటకానికి తెరతీయడం రాజకీయ కపటత్వమని దుయ్యబట్టారు. గత ఎన్నికల సమయంలో వైసీపీ వ్యవహరించిన తీరును ప్రజలు చూశారని, ఇప్పుడు కూడా అదే తరహాలో వివాదాలు సృష్టించి ఆ నెపాన్ని ప్రభుత్వంపై నెట్టాలని చూస్తున్నారని విమర్శించారు. రాజకీయ లబ్ధి కోసం ఉద్రిక్తతలు పెంచే ప్రయత్నాలను సహించేది లేదని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే ముందు, గత ఐదేళ్ల తమ పాలనలో వ్యవహరించిన తీరుపై వైసీపీ ఆత్మపరిశీలన చేసుకోవాలని హితవు పలికారు. రాష్ట్రంలో స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్డీయే కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. ప్రతి అభ్యర్థి ఎలాంటి ఆటంకాలు లేకుండా నామినేషన్ వేసేలా, ప్రతి ఓటరు భయం లేకుండా ఓటు హక్కు వినియోగించుకునేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎన్నికల ప్రక్రియకు ఎవరైనా ఆటంకం కలిగిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వైసీపీ రెచ్చగొట్టే ప్రకటనలను నమ్మవద్దని, వాస్తవాలను గమనించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## పార్టీలు మారినా రాజకీయ భవితవ్యం..?

**విశాఖపట్నం :** నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చివరి ముఖ్యమంత్రిగా రికార్డు సృష్టించారు. ఆయన సుదీర్ఘ రాజకీయ ప్రయాణం అంతా కాంగ్రెస్ పార్టీలోనే సాగింది. ముఖ్యమంత్రి పదవి నిర్వహించిన తర్వాత ఆయన రాజకీయ జీవితం ఒక్కసారిగా నెమ్మదించింది. పార్టీలు మారినా ఆయనకు ఎలాంటి రాజకీయ టర్నింగ్ పాయింట్ రాలేదునల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చివరి ముఖ్యమంత్రిగా రికార్డు సృష్టించారు. ఆయన సుదీర్ఘ రాజకీయ ప్రయాణం అంతా కాంగ్రెస్ పార్టీలోనే సాగింది. ముఖ్యమంత్రి పదవి నిర్వహించిన తర్వాత ఆయన రాజకీయ జీవితం ఒక్కసారిగా నెమ్మదించింది. పార్టీలు మారినా ఆయనకు ఎలాంటి రాజకీయ టర్నింగ్ పాయింట్ రాలేదు. జై సమైక్య ఆంధ్ర పేరుతో కొత్త పార్టీ పెట్టినా ప్రయోజనం దక్కలేదు. మళ్లీ కాంగ్రెస్ పార్టీలో చేరినా అక్కడ కూడా పెద్దగా గుర్తింపు దక్కలేదు. చివరకు ఆయన కాషాయ కండువా కప్పుకుని బీజేపీలో చేరారు. అయినప్పటికీ ఆయన రాజకీయ భవితవ్యం మాత్రం ఇంకా ఎక్కడా మారలేదు. ఆయనకు అపారమైన రాజకీయ అనుభవంతో పాటు మంచి పాలనాదక్షత ఉంది. బలమైన సామాజిక వర్గానికి చెందిన నేతగా మంచి పేరుంది. ఎలాంటి వివాదాలు లేని నాయకుడిగా అందరికీ సుపరిచితులు అయ్యారు. అన్ని అర్హతలు ఉన్నా కూడా ఆయనను రాజకీయ సిరి ఇప్పటివరకు పలకరించలేదు.కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఆరు రాష్ట్రాలకు కొత్త గవర్నర్లను అధికారికంగా ప్రకటించింది. ఆ జాబితాలో నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి పేరు ఎక్కడా కనిపించలేదు. గవర్నర్లుగా ఎంపికైన వారంతా పూర్తిగా బీజేపీకి చెందిన నాయకులు కావడం ఇక్కడ విశేషం. కిరణ్ కుమార్ రెడ్డి మొదటి నుంచి కాంగ్రెస్ నేపథ్యం ఉన్న నేతగా గుర్తింపు పొందారు. కాషాయ పార్టీలో ఆయనను వలస నాయకుడిగా మాత్రమే చూస్తున్నారనే చర్చ జరుగుతోంది. ఆర్ఎస్ఎస్ నేపథ్యం ఉన్న వారికే బీజేపీలో అత్యధిక ప్రాధాన్యత లభిస్తుందనే వాదన ఉంది. రాజ్ భవన్ పదవులు దక్కాలంటే పార్టీ సిద్ధాంతాలను పూర్తిగా ఒంటబట్టించుకోవాలని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఏపీలో కూడా పరిస్థితి ఇలాగే కొనసాగుతోంది. కేంద్ర పెద్దలు గవర్నర్ల ఎంపిక విషయంలో చాలా జాగ్రత్తగా అడుగులు వేస్తున్నారు. కేవలం విధేయత మాత్రమే కాకుండా పార్టీ కోసం చాలాకాలంగా కష్టపడిన వారికే పదవులు దక్కుతున్నాయి. ఈ సమీకరణాల కారణంగానే నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి ప్రస్తుతం ఎలాంటి కీలకమైన పదవులు దక్కడం లేదు. ఆయన ఎదురుచూపులు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి.సరిగ్గా ఈ కారణాల వల్లే కిరణ్ కుమార్ రెడ్డి రాజకీయ ప్రయాణానికి కొంత అడ్డుకట్ట పడుతోంది. ఆయన తండ్రి కాలం నుంచి కుటుంబం మొత్తం కాంగ్రెస్ సిద్ధాంతాలకే కట్టుబడి ఉంది. అదే నేపథ్యం కారణంగా బీజేపీలోకి వచ్చినా సరే పార్టీలో అంతరాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఆయనకు 2024 ఎన్నికలలో రాజంపేట లోక్ సభ స్థానం కేటాయించారు. అది ఆయనకు అత్యంత సొంత ఇలాకా అయినప్పటికీ విజయం సాధించలేకపోయారు. రాష్ట్రంలో కూటమి గాలి వీచినా ఆయన ఓటమి పాలు కావడం గమనార్హం. దాంతో పార్టీ పెద్దలకు ఆయన మీద ఉన్న నమ్మకం కొద్దిగా సడలిపోయింది. ఎవరికి ఏ పదవి ఇస్తే ఎంత లాభం ఉంటుందో పార్టీ అధిష్టానం బేరీజు వేసుకుంటుంది. కేవలం బీజేపీ మాత్రమే కాదు ఏ రాజకీయ పార్టీ అయినా ఇదే సూత్రం పాటిస్తుంది. కేవలం పదవులు ఇవ్వడం వల్ల వచ్చే మైలేజ్ ఎంత అనే లెక్కలు చాలా ముఖ్యం. ఈ రాజకీయ లెక్కల వల్లే కిరణ్ కుమార్ రెడ్డి ఆశించిన స్థాయి గుర్తింపును పొందలేకపోతున్నారు. భవిష్యత్తులో ఆయన ఈ అడ్డంకులను ఎలా దాటుతారనేది చూడాలి.తొలినాళ్లలో కిరణ్ కుమార్ రెడ్డి రాజ్యసభకు వెళ్లాలని తీవ్రంగా ప్రయత్నాలు చేశారు. పెద్దల సభ ద్వారా నేరుగా కేంద్ర మంత్రి పదవిని దక్కించుకోవాలని

# పెద్దారాయుడుతోటలో రుద్రార్చన -- సింధూరార్చన

**98 మంది మహిళల భాగస్వామ్యంతో ధార్మిక చైతన్యం సామాజిక సమరసతకు ప్రాధాన్యం**

**మొవ్వ, అక్టోబర్ 18,(మీ వార్త ప్రతినిధి)** మొవ్వ మండలం పెద్దరాయుడుతోట గ్రామంలో ఆదివారం ఉదయం 10.30 గంటలకు అమ్మవారి పందిరి వద్ద విశ్వ హిందూ పరిషత్ కృష్ణా జిల్లా ఆధ్వర్యంలో రుద్రార్చన, సింధూరార్చన కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 98 మంది మహిళలు ఉత్సాహంగా పాల్గొని సామూహిక పూజలు నిర్వహించారు. మహిళల పెద్ద సంఖ్యలో భాగస్వామ్యం కావడం గ్రామంలో ధార్మిక చైతన్యం, ఆధ్యాత్మిక ఆసక్తి, సామాజిక ఐక్యత పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీకి చెందిన ఎంవీవీ నాగరాజు, శ్రీప్రసన్నాంజనేయులు, శ్రీమతి సుభాషిణి, విశ్వ హిందూ పరిషత్ కృష్ణా జిల్లా కార్యాలయ ప్రముఖ్ జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. స్థానిక ఆలయ కమిటీ, గ్రామస్థుల సహకారంతో కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా విశ్వ హిందూ పరిషత్ కృష్ణా జిల్లా అధ్యక్షులు డా. బూరగడ్డ శ్రీనాథ్ ,గ్రామగ్రామాన మహిళల భాగస్వామ్యంతో నిర్వహిస్తున్న రుద్రార్చన, సింధూరార్చన కార్యక్రమాలు ధార్మిక చైతన్యాన్ని పెంపొందించడంతోపాటు హిందూ సమాజంలో ఐక్యత, పరస్పర గౌరవం, సామాజిక సమరసతను బలోపేతం చేస్తున్నాయని తెలిపారు. మహిళలు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం ద్వారా భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, విలువలను భావితరాలకు అందించగలరని పేర్కొన్నారు. కుల, వర్గ, ఆర్థిక భేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సోదరభావంతో మెలగాలని, సమాజంలోని అన్ని వర్గాలకు సమాన గౌరవం కల్పిస్తూ పరస్పర సహకారం, సేవాభావంతో ముందుకు సాగాలని డా. శ్రీనాథ్ పిలుపునిచ్చారు. దేవాలయాలు, ధార్మిక కార్యక్రమాలు సమాజాన్ని ఐక్యం చేసే వేదికలుగా నిలవాలని, సమాజంలో విభేదాలను తగ్గించి ఆత్మీయతను పెంపొందించడమే నిజమైన సామాజిక సమరసత అని వివరించారు. వందేమాతరం -- దేవభక్తి -- దేశభక్తి,వందేమాతరం స్ఫూర్తితో మాతృభూమిపై గౌరవం, దేశం పట్ల బాధ్యత, భారతీయ సంస్కృతి పట్ల అభిమానం ప్రతి ఒక్కరిలో పెంపొందాలని నిర్వాహకులు పేర్కొన్నారు. వందేమాతరం కేవలం నినాదం మాత్రమే కాకుండా మాతృభూమిపై ప్రేమ, త్యాగం, కర్తవ్యం, జాతీయ ఐక్యతకు ప్రతీక అని తెలిపారు. దేవభక్తి వ్యక్తిలో నైతిక విలువలను పెంపొందిస్తే, దేశభక్తి సమాజం పట్ల బాధ్యతను గుర్తుచేస్తుందని పేర్కొంటూ, ఈ విలువలను ప్రతి గ్రామంలో విస్తరించేందుకు అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన ఆలయ కమిటీ సభ్యులు ఎంవీవీ నాగరాజు, శ్రీ ప్రసన్నాంజనేయులు, శ్రీమతి సుభాషిణి, కార్యక్రమంలో



చురుకుగా పాల్గొన్న జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం, ఇతర నిర్వాహకులు, గ్రామస్థులకు డా. బూరగడ్డ శ్రీనాథ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. 98 మంది మహిళలు భక్తిశ్రద్ధలతో పాల్గొనడం అభినందనీయమని పేర్కొంటూ, భవిష్యత్తులోనూ ఇటువంటి కార్యక్రమాలను కొనసాగిస్తూ ధార్మిక చైతన్యం, మహిళా భాగస్వామ్యం, దేశభక్తి, సామాజిక సమరసతను గ్రామగ్రామాన బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం
కార్యాలయ ప్రముఖ్
విశ్వ హిందూ పరిషత్ -- కృష్ణా జిల్లా

# తాడేపల్లిగూడెం రూపశిల్పి ఈలి ఆంజనేయులు శత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ

**తాడేపల్లిగూడెం, అక్టోబర్ 18 ( మీ వార్త ప్రతినిధి)** తాడేపల్లిగూడెం రూపశిల్పి, అమరజీవి, మాజీ మంత్రి దివంగత ఈలి ఆంజనేయులు 100వ జయంతి పురస్కరించుకొని ఆయన కుమారుడు మాజీ ఎమ్మెల్యే ఈలి నాని ఆధ్వర్యంలో ఈలి ఆంజనేయులు శత జయంతి ఉత్సవాలు పట్టణంలోని పోలీస్ ఐలాండ్ సెంటర్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ప్రముఖులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, మాజీ ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ, ఏపీ రాష్ట్ర భవన ఇతర నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు చైర్మన్ వలవల బాబ్జి, వైసీపీ ఇంచార్జి వడ్డీ రఘురాం నాయుడు, టైలర్స్ కార్పొరేషన్ చైర్మన్ ఆకాశపు స్వామి, పైబోయిన రఘు, అడబాల నారాయణమూర్తి, జనసేన పట్టణ అధ్యక్షులు



వర్తనపల్లి కాశి, టీడీపీ పట్టణ అధ్యక్షుడు పట్నాల రాంపండు, జంగా శ్రీనివాస రామరాయ్, మారిశెట్టి సుబ్బారావు, సబ్బినీసు కృష్ణమోహన్, పేరిచర్ల మురళీకృష్ణంరాజు, పప్పుల కుమారస్వామి నాయుడు, గార్లపాటి వీరకుమార్, లింగంపల్లి కృష్ణ, పసల అచ్యుతం, ఈలి కిషోర్, ఈలి సత్యనారాయణ, లింగంపల్లి గాంధీ, పుల్లా బాబి, అడ్డగర్ల సురేష్, మేన నానాజీ, గాజుల గోపికృష్ణ, తాటికాయల వీరన్న, సుంకర ధనబాబు, బండారు నాగు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆటో డ్రైవర్లకు యూనిఫాం పంపిణీ చేశారు. వివిధ ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఏలూరు రోడ్డులోని వినాయకుని గుడి వద్ద అన్నదాన కార్యక్రమం జరిగింది.

# వైరా పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క.

**మర్యాదపూర్వకంగా కలిసిన తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాపా. అప్పయ్య గారు, వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాపా. సుధాకర్**

**తల్లాడ మీ వార్త ప్రతినిధి.** 18.10.2026 లిబితెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క ఖమ్మం జిల్లా, ఏన్కూరు మండలం నాచారం గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనం నాచారం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు విచ్చేసిన సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి ఉపముఖ్యమంత్రి స్వాగతం పలికి పలు అంశాలపై మాట్లాడారు.. ప్రజా సంక్షేమం, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, రైతుల సమస్యల పరిష్కారానికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై చర్చించినట్లు తెలిపారు. అనంతరం మల్లు భట్టి విక్రమార్క. కాపా. అప్పయ్య . ఇమ్మడి లక్ష్మీనారాయణ మెమెంటో ను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గొల్లగూడెం మాజీ సర్పంచ్ గుండ్ల వెంకటేశ్వర్లు, కాపా శ్రీనివాసరావు, మంగాపురం ఉప సర్పంచ్ గుజ్జర్లపూడి చింటూ, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిన్నంశెట్టి శ్రీకాంత్, షేక్ జమాల్ తదితరులు



ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కాజ గ్రామంలో అమ్మవారి పందిరి వద్ద రుద్రార్చన -- సింధూరార్చన

**విశ్వ హిందూ పరిషత్ -- కృష్ణా జిల్లా**

**కాజ అక్టోబర్ 14(మీ వార్త ప్రతినిధి)**
112 మంది మహిళల భాగస్వామ్యంతో ధార్మిక చైతన్యం -- సామాజిక సమరసతకు ప్రాధాన్యం
మొవ్వ మండలంలోని కాజ గ్రామంలో అమ్మవారి పందిరి వద్ద ఆదివారం ఉదయం 11.30 గంటలకు విశ్వ హిందూ పరిషత్ -- కృష్ణా జిల్లా ఆధ్వర్యంలో రుద్రార్చన, సింధూరార్చన కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 112 మంది మహిళలు ఉత్సాహంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళల విశేష భాగస్వామ్యంతో అమ్మవారి పందిరి ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీకి చెందిన శ్రీ భాస్కరరావు, శ్రీ ప్రసన్నాంజనేయులు, శ్రీమతి సుభాషిణి, విశ్వ హిందూ పరిషత్ కృష్ణా జిల్లా కార్యాలయ ప్రముఖ్ శ్రీ జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్వ హిందూ పరిషత్ కృష్ణా జిల్లా అధ్యక్షులు డా. బూరగడ్డ శ్రీనాథ్, జిల్లా ప్రభారి శ్రీ పి.వి.ఎస్. నాయుడు మాట్లాడుతూ,



మహిళలు పెద్ద సంఖ్యలో ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొనడం భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల వారికున్న భక్తిశ్రద్ధలకు నిదర్శనమని పేర్కొన్నారు. ఇటువంటి కార్యక్రమాలు కుటుంబాల్లో ఆధ్యాత్మిక విలువలను పెంపొందించడంతో పాటు గ్రామీణ సమాజంలో ఐకమత్యం, పరస్పర గౌరవం, సామాజిక సమరసతను బలోపేతం చేస్తాయని తెలిపారు. ఆలయాలు భక్తికి మాత్రమే కాకుండా సమాజంలోని ప్రజలందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చే ఐక్యతా కేంద్రాలుగా నిలవాలని వారు ఆకాంక్షించారు. ధర్మభక్తితో పాటు దేశభక్తిని పెంపొందించుకోవాలని, వందేమాతరం స్ఫూర్తితో భారతీయ సంస్కృతి, దేశ గౌరవాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. "సర్వే జనాః సుఖినో భవంతు" అనే ఉదాత్తమైన సందేశంతో సమాజంలోని అందరి సంక్షేమం కోసం పనిచేయాలని సూచించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన ఆలయ కమిటీ సభ్యులకు, నిర్వాహకులకు, పాల్గొన్న 112 మంది మహిళలకు డా. బూరగడ్డ శ్రీనాథ్, శ్రీ పి.వి.ఎస్. నాయుడు అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు. గ్రామగ్రామాన ధార్మిక చైతన్యం, మహిళా భాగస్వామ్యం, సామాజిక సమరసతను పెంపొందించే కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించేందుకు విశ్వ హిందూ పరిషత్ కృష్ణా జిల్లా కృషి కొనసాగిస్తుందని తెలిపారు. జొన్నలగడ్డ
సుబ్రహ్మణ్యం
కార్యాలయ ప్రముఖ్
విశ్వ హిందూ పరిషత్ -- కృష్ణా జిల్లా

## సెక్షన్ 22-ఏ ప్లాట్ల రిజిస్ట్రేషన్లకు సాఫ్ట్‌వేర్ మోక్షం!

**హైదరాబాద్ :** తెలంగాణలో సరైన అనుమతులు, అప్రూవ్డ్ లేఅవుట్లు ఉన్నప్పటికీ, సెక్షన్ 22-ఏ చట్టపరమైన ఆంక్షల కారణంగా సంవత్సరాలుగా రిజిస్ట్రేషన్లు కాకుండా ఆగిపోయిన వేలాది ఆస్తుల యజమానులకు రాష్ట్ర ప్రభుత్వం ఊరట కల్పించనుంది. చట్టబద్ధమైన ప్లాట్లు ఉన్నప్పటికీ సాంకేతిక, రికార్డు లోపాల వల్ల క్రయవిక్రయాలు జరగక ఇబ్బంది పడుతున్న సామాన్యుల కష్టాలను తొలగించేందుకు రెవెన్యూ శాఖ రంగంలోకి దిగింది. ఈ సమస్యలన్నింటికీ శాశ్వత పరిష్కారం చూపే దిశగా రిజిస్ట్రేషన్ శాఖ ప్రత్యేకంగా ఒక సరికొత్త సాఫ్ట్‌వేర్ మాడ్యూల్‌ను సిద్ధం చేస్తోంది. గతంలో ప్రభుత్వ భూములు, వివాదాస్పద స్థలాలు లేదా ఇనామ్ భూముల ముసుగులో చాలా వరకు చట్టబద్ధమైన లేఅవుట్లు కూడా సెక్షన్ 22-ఏ జాబితాలో చేరిపోయాయి. దీనివల్ల పక్కా ప్లాట్లు కొనుగోలు చేసిన మధ్యతరగతి ప్రజలు, చిన్న రియల్టర్లు తమ ఆస్తులను అమ్ముకోలేక, బ్యాంకుల నుంచి గృహ రుణాలు పొందలేక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అధికారుల చుట్టూ తిరిగినా పరిష్కారం దొరకని ఈ దీర్ఘకాలిక సమస్యను గుర్తించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం, అర్హమైన ఆస్తులను ఆ నిషేధిత జాబితా నుంచి తొలగించడానికి పకడ్బందీ విధివిధానాలను రూపొందించింది. ఈ సమస్యను పూర్తిగా పరిష్కరించే ఉద్దేశంతోనే స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ల శాఖ ఒక అత్యాధునిక సాఫ్ట్‌వేర్ మాడ్యూల్‌ను అభివృద్ధి చేస్తోంది. దీని ద్వారా ఎంపిక చేసిన ఆస్తులకు సంబంధించిన అసలైన డాక్యుమెంట్లు, ఆమోదించిన లేఅవుట్ పత్రాలు, రెవెన్యూ రికార్డులను ఈ కొత్త పోర్టల్‌లో డిజిటలైజ్ చేసి పరిశీలిస్తారు. అన్ని అర్హతలు సక్రమంగా ఉన్నట్లు తేలితే, ఆటోమేటిక్‌గా ఆ ప్లాట్లను 22-ఏ నిషిద్ధ జాబితా నుంచి తొలగించేలా ఈ సాఫ్ట్‌వేర్‌ను డిజైన్ చేశారు. దీనివల్ల అవినీతికి ఆస్కారం లేకుండా, మానవ ప్రమేయం లేకుండా పారదర్శకంగా క్లియరెన్స్ లభిస్తుంది. ఈ ప్రత్యేక సాఫ్ట్‌వేర్ మాడ్యూల్ అందుబాటులోకి వస్తే, రాష్ట్రవ్యాప్తంగా చిక్కుల్లో పడి ఉన్న వేల ఎకరాల ఆస్తుల క్రయవిక్రయాలకు మార్గం సుగమమవుతుంది. రియల్ ఎస్టేట్ రంగంలో ఊచకోత కోస్తున్న నిరుత్సాహం తొలగిపోయి, లావాదేవీలు మళ్లీ పుంజుకుంటాయని నిపుణులు భావిస్తున్నారు. తద్వారా వేలాది మంది గృహ కొనుగోలుదారులకు చట్టబద్ధమైన యాజమాన్య హక్కులు దక్కడంతో పాటు ప్రభుత్వానికి కూడా రిజిస్ట్రేషన్ల రూపంలో భారీగా ఆదాయం సమకూరే అవకాశం ఉంది.

# 27.వ వార్డుకి కౌన్సిలర్ అభ్యర్థి పోటీ చేయుటకు నామినేషన్ దాఖలు

**కూటమి అభ్యర్థి అబ్దుల్ అజీమ్**



**పెదన అక్టోబర్ 18(మీ వార్త ప్రతినిధి)** కూటమి అధినాయకుల దార్శనీక పాలనలో పెదన నియోజకవర్గ శాసన సభ్యులు కాగిత కృష్ణప్రసాద్ సారథ్యంలో బొడ్డు వేణు గోపాలరావు మరియు 27. వ ముఖ్య నాయకుల సహకారంతో ది 18/10/26 ఉదయం 11.30 గంటలకు స్వర్ణ గ్రామం స్వర్ణ వార్డు (సచివాలయం) వద్ద మన ప్రియతమ నాయకులు పెదన మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అబ్దుల్ ఖయ్యూం (హన్ను) కుమారుడు అబ్దుల్ అజీమ్,27.వ వార్డుకి కౌన్సిలర్ పదవి కై పోటీ చేయుటకు నామినేషన్ దాఖలు చేయుటకు సన్నాహాలు చేశారు .కావున కూటమి నాయకులు అభిమానులు మీడియా మిత్రులు బంధువులు మా శ్రేయోభిలాషులు,సేవా సహచర మిత్రులు,పరిసర ప్రాంతాల ప్రజలు విరివిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.,భాధ్యతతో ఓటు వేద్దాం భవిష్యత్ కి భద్రత చూపుదాం . ఈ కార్యక్రమంలో పెదన మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అబ్దుల్ ఖయ్యూం (హన్ను), అబ్దుల్ రషీద్ అబ్దుల్ వహీద్ అబ్దుల్ రిజ్వాన్ అబ్దుల్ రఖీబ్, పాషీ ,సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి సేవలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు....







**మచిలీపట్నం, అక్టోబర్ 18 (మీ వార్త ప్రతినిధి)** మచిలీపట్నం శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో దసరా ఉత్సవాలు పురస్కరించుకుని జరుగుతున్న దైనందిక కార్యక్రమంలో మచిలీపట్నం లేడీ యాంప్తిల్ ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాల ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు చేస్తున్న సేవ అభినందనీయమని మచిలీపట్నం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ దేవాలయం కార్యదర్శి మోటమర్రి బాబా ప్రసాద్ అన్నారు. విజయవాడ కనకదుర్గ దేవాలయం తర్వాత జిల్లాలో ఎంతో ప్రాముఖ్యత కలిగిన మచిలీపట్నం కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో దసరా ఉత్సవాలు ఎంతో ఘనంగా జరుగుతున్నాయని, ఊహించిన దాని కంటే భక్తుల సందర్శన ఎక్కువగా ఉందని బాబా అన్నారు. అయితే క్యూ లైన్లు, ప్రసాదాలు పంపిణీ వృద్ధులు కు సహాయ కార్యక్రమాలు అందించడంలో ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లుగత 15సంవత్సరాలు నుండి చేస్తున్న సేవలు మర్చిపోలేము అని అన్నారు. ప్రతి సంవత్సరం దేవాలయంలో వారు చేసిన సేవలు తమకు ఎంతో ఉపయోగకరంగా ఉంటున్నాయని బాబా ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి లంకిశెట్టి హరినాథ్ బాబు, దేవాలయం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# అనంతగిరి పరిధిలో పోలీసుల 'కార్డన్ అండ్ సెర్చ్

**ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేలా గ్రామస్తులంతా పోలీసులకు సహకరించాలి.**

**అనంతగిరి ఎస్సై కే శంకర్రావు.**





**అనంతగిరి,అక్టోబర్ 18 ( మీ వార్త )** రాబోయే పంచాయతీ,ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడమే లక్ష్యంగా పోలీసు యంత్రాంగం భద్రతను ముమ్మరం చేసింది. అనంతగిరి ఎస్సై కే.శంకర్రావు ఆధ్వర్యంలో పోలీస్ మరియు ఏపీఎస్పీ బలగాలు సంయుక్తంగా దండబాడు,ఎగువ శోభ పంచాయతీ పరిధిలో విస్తృత 'కార్డన్ అండ్ సెర్చ్' ఆపరేషన్ నిర్వహించారు. గ్రామాల సరిహద్దులను దిగ్బంధించి,అనుమానాస్పద వాహనాలు,ఇళ్లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై శంకర్రావు గ్రామస్తులతో మాట్లాడుతూ..ఎన్నికల సమయంలో ఎవరూ ఎలాంటి గొడవలు,వర్గ రాజకీయాల్లో ఇన్వాల్వ్ కావద్దని హెచ్చరించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేస్తూ,ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేలా గ్రామస్తులంతా పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఏపీఎస్పీ జవాన్లు పాల్గొన్నారు.

# కుక్కునూరు జడ్పీటీసీ అభ్యర్థిత్వంపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి



**కుక్కునూరు, అక్టోబర్ 18 (మి వార్తా ప్రతినిధి)** ఏలూరు జిల్లా కుక్కునూరు మండలంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. కుక్కునూరు మండల జడ్పీటీసీ స్థానానికి కూటమి తరఫున బొంతు కోమల పోటీ చేయనున్నారనే ప్రచారం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. జడ్పీటీసీ అభ్యర్థిత్వానికి సంబంధించి బొంతు కోమల పేరు వినిపిస్తుండటంతో స్థానిక రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. అయితే, ఆమె అభ్యర్థిత్వంపై కూటమి నాయకత్వం నుంచి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మండలంలోని గ్రామాల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, ప్రజా సమస్యల పరిష్కారం వంటి అంశాలు ప్రాధాన్యం సంతరించుకోనున్నాయి. ఎన్నికల షెడ్యూల్ విడుదల, పార్టీ అభ్యర్థుల ఎంపిక, అధికారిక ప్రకటనలపై స్థానికంగా ఉత్కంఠ నెలకొంది. బొంతు కోమల అభ్యర్థిత్వంపై అధికారిక స్పష్టత వచ్చిన తర్వాత కుక్కునూరు మండల రాజకీయాల్లో తదుపరి పరిణామాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

## 19 వ వార్డు టీడీపీ పార్టీ కూటమి అభ్యర్థినిగా పోటీ చేస్తున్న వీణం నాంచారమణి

నామినేషన్ పత్రాలు దాఖలు



**పెడన అక్టోబర్ 18(మీ వార్త ప్రతినిధి)** కూటమి అధినాయకుల ఆశీస్సులతో పెడన నియోజకవర్గ శాసన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ , బందరు ఎంపీ వల్లభనేని బాలశౌరి వారి సారథ్యంలో ఎంతో ప్రతిష్టాత్మక ప్రజాస్వామ్యబద్ధమైన పెడన పురపాలక సంఘం ఎన్నికల పోటీకి నేను సైతం ప్రగతి కోసం అని నిరంతర సామాజిక సేవకులు శ్రీనివాస్ వీణం వారి సతీమణి నాంచారమణి వీణం 19 వ వార్డు టీడీపీ పార్టీ కూటమి అభ్యర్థినిగా పోటీ చేస్తున్న సందర్భంగా 8 వ సచివాలయంలో నామినేషన్ పత్రాలు దాఖలు చేసి మన గెలుపు ప్రగతికి మలుపు అని నిరూపించుకోవాలని ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కృతజ్ఞతలు,దీవెనలు అందించి వారి నైతిక మద్దతు కూడిన శుభాశీస్సులు అందించారు ఈ కార్యక్రమానికి సహకరించిన వార్డు ప్రజలకు ఓటర్ మహనీయులకు, కూటమి ముఖ్య నాయకులకు మిత్రులకు,శ్రేయోభిలాషులు మీడియా మిత్రులకు కృతజ్ఞతలు మరియు ధన్యవాదాలు తెలుపుతూ శ్రీనివాస్ వీణం

## శ్రీ భీమేశ్వర స్వామి వారి ఆలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు

సోమవారం శ్రీ కాళికాదేవి అలంకరణ



**గుడివాడ అక్టోబర్ 18 (మీ వార్త ప్రతినిధి)** గుడివాడ పట్టణంలో ప్రసిద్ధిగాంచిన బంటుమిల్లి రోడ్డు లోని శ్రీ భీమేశ్వర స్వామి వారి ఆలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాల 8వ రోజు దుర్గాష్టమి సందర్భంగా....శ్రీ కనకదుర్గ దేవిగా దర్శనం ఇస్తున్న అమ్మవారు ఉత్సవాల 9వ రోజు సోమవారం శ్రీ కాళికాదేవి అలంకరణలో.... అమ్మవారూ భక్తులకు దర్శనమీస్తారని ఆలయ ధర్మకర్తల కమిటీ చైర్మన్ పట్టపు చిన్న, ఈవో కందుల గోపాలరావు తెలిపారు.

## కుంచనపల్లి లో లక్ష పుష్పార్చన



**తాడేపల్లిగూడెం అక్టోబర్ 18 (మీ వార్త ప్రతినిధి)** తాడేపల్లిగూడెం మండలం కుంచనపల్లి శ్రీ విజయ దుర్గ అమ్మవారి ఆలయం వద్ద దుర్గాష్టమి సందర్భంగా లక్ష కుంకుమార్చన పూజా కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. అమ్మవారికి ఉదయం నుంచి విశేషాలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ వ్యవస్థాపకులు ఇంటి ఆదినారాయణ కుటుంబ సభ్యుల పర్యవేక్షణలో ఈ పూజా కార్యక్రమాలు కొనసాగించారు. పూజలు కూచి ఆంజనేయ శర్మ బ్రహ్మత్వం లో నిర్వహించగా కార్యక్రమాలను నిర్వాహకులు ఆత్మూరి కామేశ్వరరావు, ఇంటి సునీల్ కుమార్, విజయ్ కుమార్, నాగరాజు, సుంకర వెంకటేశులు, ఏసు, వీర్రాజు, కాశి, శ్రీను, కూరాకుల శ్రీను, నవీన్, బండి బాలకృష్ణ, అయ్యప్ప పర్యవేక్షించారు.

## ఎన్నికల షెడ్యూల్‌పై రాజకీయ పార్టీలకు అవగాహన కార్యక్రమం.



**జీలుగుమిల్లి,( మీ వార్త ప్రతినిధి)** జీలుగుమిల్లి మండల ప్రజా పరిషత్, జిల్లా ప్రజా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యుల ఎన్నికల నిర్వహణకు సంబంధించి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం రిటర్నింగ్ అధికారి ఎం. సాయి బుచ్చారావు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎన్నికల షెడ్యూల్, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు, అభ్యర్థుల ఎన్నికల ఖర్చుల పరిమితులు, పోలింగ్ కేంద్రాల వివరాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు.
ఈ సమావేశంలో టీడీపీ, బీజేపీ, జనసేన, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, సీపీఎం ప్రతినిధులు పాల్గొన్నారు. అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, ఎంపీడీవో కె. వెంకటలక్ష్మి, తహసీల్దార్ జి. వేంకటేశ్వరరావు, జీలుగుమిల్లి ఎస్సై క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు..

## కుక్కునూరులో టీడీపీలో చేరిన 400 కుటుంబాలు





**కుక్కునూరు అక్టోబర్ 18 (మి వార్తా ప్రతినిధి)** రానున్న మున్సిపల్, జడ్పీటీసీ, ఇతర స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధిస్తారని టీడీపీ ఏలూరు జిల్లా పరిశీలకురాలు, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ అన్నారు. ఆదివారం కుక్కునూరు మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ చేరికల కార్యక్రమంలో రాష్ట్ర ట్రైకార్ చైర్మన్, పోలవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి బొరగం శ్రీనివాస్‌తో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా రానున్న ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. గత సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ 11 స్థానాలకే పరిమితమైందని పేర్కొంటూ, ఆ పార్టీ రాజకీయ పరిస్థితిపై నాయకులు విమర్శలు చేశారు. టీడీపీ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వంతో ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయని, రాష్ట్రంలో సుపరిపాలన కొనసాగుతుందని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా కుక్కునూరు మండలంలోని పలు గ్రామాలకు చెందిన మాజీ ఎంపీపీ చేబ్రోలు గీతావాణితో పాటు సుమారు 400 కుటుంబాలు వైఎస్సార్‌సీపీని వీడి టీడీపీలో చేరినట్లు నిర్వాహకులు తెలిపారు. కుక్కునూరు మండల టీడీపీ అధ్యక్షుడు ములిశెట్టి నాగేశ్వరరావు వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ ప్రకాష్ లో నిర్వహిస్తున్న ఎన్.సి.సి. క్యాంపులో రక్తదాన శిబిరం




**పాయకరావుపేట, మీ వార్త ప్రతినిధి,అక్టోబరు 18 :** శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల అనుబంధ సంస్థ స్పేసెస్ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న 18 వ ఆంధ్ర బెటాలియన్ ఎన్‌సీసీ, కాకినాడ వారి కంబైన్డ్ యాన్యువల్ ట్రైనింగ్ క్యాంపులో భాగంగా ఆదివారం రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రక్తదానం యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ, అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైన వారికి సహాయం చేయడం, ప్రాణాలను కాపాడటంలో రక్తదానం కీలక పాత్ర పోషిస్తుందని అవగాహన కల్పించారు. రక్తదానం ఒక గొప్ప సామాజిక సేవ అని, ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ రక్తదానానికి ముందుకు రావాలని ఈ కార్యక్రమం ద్వారా సందేశాన్ని అందించారు. ఎన్‌సీసీ క్యాడెట్లలో సేవాభావం, సామాజిక బాధ్యత మరియు మానవతా విలువలను పెంపొందించడంతో పాటు, సమాజ సంక్షేమ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేలా ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశంగా నిలిచింది. “రక్తదానం-ప్రాణదానం” అనే సందేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమం మానవతా సేవకు, సమాజ ఆరోగ్య పరిరక్షణకు ఎన్‌సీసీ అందిస్తున్న సహకారాన్ని చాటి చెప్పింది. క్యాంప్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లు మేజర్ మొహమ్మద్ ఆసిఫ్, మేజర్ శశి మెహతా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారులు, పీఎస్ సిబ్బంది, క్యాంప్ సిబ్బంది, ఇతర అధికారులు, రక్తదాతలు పాల్గొన్నారు.

## కూటమి బలపరిచిన జనసేన పార్టీ మున్సిపల్ చైర్ పర్సన్ అభ్యర్థిగా నామినేషన్

మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి బళ్ల జ్ఞన లింగ నాగ జ్యోత్స్న రాణి.

**పెడన అక్టోబర్ 18(మీ వార్త ప్రతినిధి)** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో అనూహ్యంగా పెడన మున్సిపల్ చైర్పర్సన్ అభ్యర్థిగా ఎంపికైన శ్రీమతి బళ్ల జ్ఞన లింగ నాగ జ్యోత్స్న రాణి తమ నామినేషన్ దాఖలు చేశారు.మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు శ్రీ వల్లభనేని బాలశౌరి సూచనల మేరకు పెడన శాసనసభ్యులు శ్రీ కాగిత కృష్ణ ప్రసాద్ ,నియోజకవర్గ జనసేన సమన్వయకర్తలైన శ్రీ అంకెం లక్ష్మి శ్రీనివాస్ ,శ్రీ లింగం నాగేశ్వరరావు మరియు శ్రీ వికృతి శ్రీనివాస్ బాబు ఈ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొని ఎన్నికల అధికారికి చైర్ పర్సన్ అభ్యర్థితో కలిపి నామినేషన్ పత్రాలు అందించారు.ఈ నామినేషన్ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షుడు శ్రీ వీరంకి గురుమూర్తి , మాజీ మున్సిపల్ చైర్మన్, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీ బొడ్డు వేణుగోపాలరావు , జనసేన నాయకులు శ్రీ బండ్రెడ్డి రామకృష్ణ , చీర్ల నవీన్ కృష్ణ ,శ్రీ నల్లమోతు రఘు రామ్ , శ్రీ పంచకర్ల సురేష్ , శ్రీ కూనసాని నాగబాబు , శ్రీ తలుపులు వెంకట కృష్ణా రావు ,టిడిపి నాయకులు శ్రీ శలపాటి ప్రసాద్ , పెడన నియోజకవర్గ తెలుగుదేశం బిజెపి మరియు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు .అత్యంత అట్టహాసంగా, కూటమి నాయకులు మరియు జన సైనికులు వీర మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ నామినేషన్ కార్యక్రమం మేళ తాళాల ఊరేగింపులతో, భారీ జన సందోహం మధ్య ఆద్యంతం కోలాహారంగా జరిగింది.


కూటమి బలపరిచిన జనసేన పార్టీ మున్సిపల్ చైర్ పర్సన్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి బళ్ల జ్ఞాన లింగ నాగ జ్యోత్స రాణి.

## మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన రొంగలా అనూష




**జంగారెడ్డిగూడెం, అక్టోబర్ 18 ( మీ వార్త ప్రతినిధి )** జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీ చైర్మన్ పదవికి కూటమి అభ్యర్థిగా టీడీపీ తరపున రొంగలా అనూష నామినేషన్ దాఖలు చేశారు.టీడీపీ పార్టీ కార్యాలయం నుంచి మున్సిపాలిటీ కార్యాలయం వరకు భారీ ర్యాలీగా వెళ్లి నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ పాల్గొన్నారు.వీరితో పాటు రాష్ట్ర అధికార ప్రతినిధి శ్యామ్ చంద్ర శేషు, పట్టణ అధ్యక్షుడు కొండ్రెడ్డి కిషోర్, టీడీపీ నాయకులు దాకారపు కృష్ణ, టీడీపీ నాయకులు షేక్ ముస్తఫా, జనసేన పార్టీ నుండి మాజీ జడ్పీటీసీ పోల్నాటి బాబ్జి బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.పెద్ద ఎత్తున కూటమి కార్యకర్తలు, నాయకులు పాల్గొని నామినేషన్ ర్యాలీని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ అభ్యర్థి రొంగలా అనూష మాట్లాడుతూ తనను గెలిపిస్తే జంగారెడ్డిగూడెం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

## మియా చిత్రపటానికి మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు నివాళులు.

కార్యక్రమంలో విలేజ్ ఆర్గనైజింగ్ కమిటీ మెంబర్ బొమ్మగాని నాదం.




**తల్లాడ మీ వార్త ప్రతినిధి.18.10.2026** బలగాని మియా చిత్రపటానికి తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆదివారం మియా దశదిన కార్యక్రమం వారి గృహమునందు నిర్వహించగా ఈ కార్యక్రమానికి ఆయన హాజరై మియా చిత్రపటానికి నివాళులర్పించి, ఆయనను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో అన్నారుగూడెం గ్రామ సీనియర్ నాయకులు, విలేజ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు బొమ్మగాని నాదం,బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు పేరసాని నరసింహారావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు. సామాజిక కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ, గ్రామస్థులతో మమేకమవుతూ ముందుకు సాగుతున్న మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు ఈ కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించడం, గ్రామంలో మరే ఇతరత్రా కార్యక్రమాలు జరిగిన ప్రతి కార్యక్రమాన్ని అటెండ్ చేస్తూ అందరినీ పలకరిస్తూ ప్రజలతో మమేకమవుతూ ప్రజలతోనే ప్రయాణం చేస్తూ గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్నారని పలువురు ఆయనను అభినందిస్తున్నారు.

## మాజీ ఎంపీ మాగంటి బాబును మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్



**తాడేపల్లిగూడెం, అక్టోబర్ 18 (మీ వార్త ప్రతినిధి)** తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ పార్లమెంట్ సభ్యులు మాగంటి బాబును ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాల అమలు, రాష్ట్ర ప్రగతి, తాడేపల్లిగూడెం నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై ఇరువురు చర్చించుకున్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లే అంశాలపై అభిప్రాయాలను పంచుకున్నారు.అనంతరం మాగంటి బాబును పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు.

## ఆరుగొలను అంగరంగ వైభవంగా వసంతోత్సవం



**తాడేపల్లిగూడెం అక్టోబర్ 18 (మీ వార్త ప్రతినిధి)** తాడేపల్లిగూడెం మండలం ఆరుగులను వసంత ఉత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ విజయ దుర్గ అమ్మవారు దుర్గాదేవిగా భక్తులకు దర్శనం ఇవ్వగా ఆలయ నిర్వాహకులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి గరగలు ఎత్తుకుని గ్రామంలో ఉత్సవంగా పాల్గొన్నారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు మాజీ సర్పంచ్ నూకల బుల్లయ్య, నూకల ధని కృష్ణ, నూకల సత్యనారాయణ, ఎన్ వి ఆర్ హాస్పిటల్స్ సీఈఓ మధు, గురు భవాని పోతల కృష్ణ కర్రి రాము మిత్ర బృందంతో పాటు ఎన్విఆర్ స్టాఫ్ పాల్గొన్నారు.

# ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నామినేషన్ల పర్వం నేపథ్యంలో ఏలూరు నగరంలో పోలీసులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేశారు.







జిల్లా ఎస్పీ శ్రీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఐపీఎస్ గారి యొక్క ఆదేశాలపై ఏలూరు డీఎస్పీ శ్రీ డి. శ్రావణ్ కుమార్ ఏలూరు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీ కె రామ కృష్ణ గారు ఏలూరు 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ముందస్తు భద్రతా చర్యలు చేపట్టిన పోలీస్ అధికారులు ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం చుట్టుపక్కల ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పోలీసులు భారీ భద్రతను ఏర్పాటు చేశారు. నామినేషన్ల దాఖలుకు వచ్చే నాయకులు, కార్యకర్తలు మరియు సాధారణ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, నగరంలో ట్రాఫిక్ కు ఎలాంటి అంతరాయం ఏర్పడ కుండా ప్రత్యేక బారికేడ్లను ఏర్పాటు చేశారు. ఏలూరు డీఎస్పీ శ్రీ డి శ్రావణ్ కుమార్ గారు వన్ టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీ కె. రామకృష్ణ ఎస్సైలు సుధాకర్ రామ కృష్ణ మరియు పోలీస్ సిబ్బంది స్వయంగా రంగంలోకి దిగి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ట్రాఫిక్ మళ్లింపు మరియు శాంతిభద్రతల పరిరక్షణ కోసం తీసుకున్న ముందస్తు చర్యలు సజావుగా సాగేలా చూడటంతో పాటు, కార్పొరేషన్ కార్యాలయ పరిసరాల్లో పూర్తి నిఘా ఉంచినట్లు అధికారులు తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నామని ఏలూరు డీఎస్పీ శ్రీ డి శ్రావణ్ కుమార్ గారు స్పష్టం చేశారు.

# మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ అభ్యర్థిగా

### షేక్ చిన్న బాజీ సతీమణి షేక్ రెహామున్నిస



**మచిలీపట్నం: అక్టోబర్ 18(మీ వార్త ప్రతినిధి)** కాంగ్రెస్ పార్టీ తరపున నామినేషన్ దాఖలు -- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీరామ్ మూర్తి ,మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున మేయర్ అభ్యర్థిగా షేక్ చిన్న బాజీ గారి సతీమణి షేక్ రెహామున్నిసను జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రకటించింది. ఎన్నికల కమిటీ నిర్ణయం మేరకు, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి వైఎస్ షర్మిల రెడ్డి గారి ఆశీస్సులతో, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీరామ్ మూర్తి గారి ఆధ్వర్యంలో ఆమె అభ్యర్థిత్వాన్ని ఖరారు చేశారు.ఈ నేపథ్యంలో, ఈరోజు మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో షేక్ రెహామున్నిస కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తన నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొని ఆమెకు మద్దతు తెలిపారు.మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేస్తాం: జిల్లా అధ్యక్షులు శ్రీరామ్ మూర్తి,ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీరామ్ మూర్తి మీడియాతో మాట్లాడుతూ, రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల తరపున పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తారని తెలిపారు. మచిలీపట్నం నగర అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారం, స్థానిక ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన అందించడం కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యాలని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షేక్ రెహామున్నిసకు ప్రజలు తమ మద్దతు తెలియజేయాలని, ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆదరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల ఓటు అత్యంత విలువైనదని, నగర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఓటర్లు తమ నిర్ణయం తీసుకోవాలని అన్నారు.

మచిలీపట్నం అభివృద్ధిలో కాంగ్రెస్ పార్టీ పాత్రను గుర్తించాలి మచిలీపట్నం నగర అభివృద్ధి గురించి ప్రస్తావిస్తూ, బందరు కోర్టు నుంచి కృష్ణా యూనివర్సిటీ వరకు నగర అభివృద్ధికి సంబంధించిన వివిధ అంశాలను జిల్లా అధ్యక్షులు శ్రీరామ్ మూర్తి గుర్తుచేశారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి గారి హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం మచిలీపట్నం ప్రాంత అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ పలు కార్యక్రమాలు చేపట్టిందని ఆయన పేర్కొన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు గుర్తుచేసుకోవాలని, మచిలీపట్నం నగరానికి అవసరమైన మౌలిక సదుపాయాలు, ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాలపై ఎన్నికల సమయంలో చర్చ జరగాలని ఆయన అన్నారు. నగర అభివృద్ధికి సంబంధించిన అంశాలను ప్రజల ముందుకు తీసుకెళ్లి, కాంగ్రెస్ పార్టీ తరపున ప్రజలకు తమ అభిప్రాయాలను తెలియజేస్తామని చెప్పారు. ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రజల అవసరాలు, స్థానిక సమస్యలు, నగర అభివృద్ధికి సంబంధించిన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని శ్రీరామ్ మూర్తి తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండే నాయకత్వం, పారదర్శకమైన పాలన, ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు సాగాలని ఆకాంక్షించారు. షేక్ రెహామున్నిస అభ్యర్థిత్వంతో మచిలీపట్నంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారాన్ని ప్రజల మధ్యకు తీసుకెళ్లేందుకు పార్టీ శ్రేణులు సిద్ధమవుతున్నాయని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ విధానాలు, ప్రజల సమస్యలపై పార్టీ వైఖరిని ప్రజలకు వివరిస్తారని పేర్కొన్నారు.చివరిగా, మచిలీపట్నం ఓటర్లు ఎన్నికల్లో చురుకుగా పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షేక్ రెహామున్నిసకు హస్తం గుర్తుపై ఓటు వేసి మద్దతు తెలియజేయాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీరామ్ మూర్తి కోరారు.

# చింతూరు మండలంలో వైఎస్సార్‌సీపీలోకి భారీ చేరికలు



**చింతూరు,అక్టోబర్ 18 మీ వార్త ప్రతినిధి :** మండల పరిధిలోని పేగ పంచాయతీ సురకుంట గ్రామానికి చెందిన 65 కుటుంబాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వైఎస్సార్‌సీపీ లో చేరాయి. పార్టీ సిద్ధాంతాలు,అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై వారు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జడ్పీటీసీ మరియు రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు చిచ్చడి మురళి పార్టీలోకి వచ్చిన వారికి ఘనస్వాగతం పలికారు.సురకుంట గ్రామానికి చెందిన 65 కుటుంబాల సభ్యులకు ఆయన పార్టీ కండువాలు కప్పి సాదరంగా వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చిచ్చడి మురళి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న వైఎస్సార్‌సీపీకి ప్రజల్లో నిరంతరం ఆదరణ పెరుగుతోందని,కొత్తగా చేరిన కుటుంబాలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.పార్టీలో చేరిన వారిలో తొడం అర్జున్,జోగయ్య,రామ కృష్ణ,శ్రీరాములు,నూప కోటేశ్వరరావు,తొడం చంద్రయ్య ఆధ్వర్యంలో చేరారు.ఈ కార్యక్రమంలో చింతూరు మండల కన్వీనర్ వై రామ లింగా రెడ్డి,మాజీ ఎంపీపీ సవలం ఆమల, మేడిపల్లి సుధాకర్,ఎడమ అర్జున్,పాయం చంద్రయ్య, సవలం సత్తిబాబు,కారం కన్నారావు,బి బాబురావు, పిసం పోదయ్య,సోడే సీతయ్య,లక్ష్మయ్య,ఖాజా తదితరులు పాల్గొన్నారు

# అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరి పై ఉండాలి

### ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్





**తాడేపల్లిగూడెం అక్టోబర్ 18 (మీ వార్త ప్రతినిధి)** పట్టణ ప్రజలంతా కనకదుర్గమ్మ తల్లి ఆశీస్సులతో ఆనందంగా జీవించాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. దేవీ నవరాత్రుల సందర్భంగా తాడేపల్లిగూడెం లోని పడాల ముత్యాలమ్మపురం శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ వారిని, ఏలూరు రోడ్డులోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని, ప్రత్తిపాడు గ్రామంలోని శ్రీశ్రీశ్రీ దుగ్గరమ్మ తల్లిని దర్శించుకున్నారు. ఆలయాలలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో ఆయన పాల్గొని అమ్మవారి ఆశీస్సులను అందుకున్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీనివాస్ ని ఆలయ నిర్వాహకులు సన్మానించగా, ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారికి నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, తాడేపల్లిగూడెం నియోజకవర్గం సుభిక్షంగా ఉండి మరింత అభివృద్ధి చెందాలని ప్రార్థించారు. అమ్మవారి దివ్య ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వర్తనపల్లి కాశి,పుల్లా బాబీ, పైబోయిన రఘు, మారం వెంకటేశ్వరరావు, పాలూరు వెంకటేశ్వరరావు, చెరుకూరి జగత్ సోమశేఖర్, కొనకళ్ల హరినాథ్, కాజులూరి దుర్గా మల్లేష్, అడ్డగర్ల సురేష్,కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఈదరాడలో యువత అంటే ఐక్యతకు నిదర్శనం అంటున్నారు --చెట్ల సత్యనారాయణ



**మామిడికుదురు అక్టోబర్ 19 ( మీ వార్త విలేఖరి రవి)** స్థానిక ఎంపీటీసీఉప్రెసిడెంట్ ఎన్నికల సందర్భంగా అధికంగా యువత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం అధ్యక్షులు చెట్ల సత్యనారాయణ ఏటు ఉంటే మేము అటు ఉంటామని ఊరేగింపుగా బయలుదేరి ఆ ఇంటికి చేరుకున్నారు. యువత ఐక్యతను వారు ప్రేమను చూచి అందరినీ పేరుపేరునా పలకరించి ఆప్యాయతంగా వారితో మాట్లాడారు.యువత ఇది కేవలం మద్దతు మాత్రమే కాదు నమ్మకానికి అనుబంధానికి,ఐక్యతకి ఒక ప్రతీక టున్నారు.ఈదరాడ గ్రామం అభివృద్ధి నా వంతు కృషి చేస్తారని సత్యనారాయణ పేర్కొన్నారు.గ్రామం అభివృద్ధికి అందరం కలిసి మెలిసి పని చేయాలి అన్నారు. యువత అందరూ మీ వెంటే ఉంటాము అని సత్యనారాయణ ఇంటికి వెళ్లి ఆయనకి మద్దతు తెలిపారు.ద

# స్థానిక ఎన్నికలో యువతకు అవకాశం కల్పించాలి

### బీజేపీ యువ నాయుకులు కంచర్ల రాజా



**తాడేపల్లిగూడెం అక్టోబర్ 18 (మీ వార్త ప్రతినిధి)** స్థానిక ఎన్నికల్లో యువతకు అవకాశాలు కల్పించాలని బిజెపి యువ నాయకులు కంచర్ల రాజా కూటమిని కోరారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ ఎన్నికల్లో యువత గెలిచే అవకాశాలు ఉన్నందున యువతకు కూడా అవకాశాలు కల్పించాలని కోరారు. ఆర్థిక బలం ఉన్న నాయకులనే కాకుండా, గెలిచే అవకాశాలు ఉన్న యువకులు కు సీట్లు ఇచ్చి వారిని ప్రోత్సహించాలని తెలిపారు. బిజెపి, టిడిపి, జనసేన పార్టీలో పనిచేస్తున్న యువకులు ను గుర్తించి వారిని ప్రోత్సహించాలని నాయకులను కోరారు. ప్రజలో చైతన్యం వచ్చిందని యువకుల పరిపాలనే కోరుకుంటున్నారని తెలిపారు. అందువలన యువకులను గుర్తించి వారికే స్థానిక ఎన్నికల్లో అత్యధికంగా సీట్లు ఇవ్వాలని భారతీయ జనతా పార్టీ యువ నాయకులు కంచర్ల రాజా కోరారు.

# 27వ వార్డు అభివృద్ధే లక్ష్యం.

### ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటా వన్నెం రెడ్డి శ్రీనివాస్



**నరసాపురం అక్టోబర్ 18 మీ వార్త జిల్లా ప్రతినిధి.**నర్సాపురం మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థిగా వన్నెం రెడ్డి శ్రీనివాస్ నామినేషన్ దాఖలు చేశారు.

నర్సాపురం పురపాలక సంఘ ఎన్నికల నేపథ్యంలో 27వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు బీజేపీ నాయకులు, కూటమి నేతలు, కార్యకర్తలతో కలిసి వన్నెంరెడ్డి శ్రీనివాస్ నామినేషన్ ప్రక్రియలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వన్నెంరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ.27వ వార్డు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. వార్డులో నెలకొన్న ప్రజా సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, వార్డు అభివృద్ధికి శక్తివంచన లేకుండా పనిచేస్తానని హామీ ఇచ్చారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంతో పాటు, మౌలిక సదుపాయాల మెరుగుదలకు కృషి చేస్తానని వన్నెంరెడ్డి శ్రీనివాస్ స్పష్టం చేశారు. ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ఎన్నికల బరిలో నిలిచానని, తనకు అవకాశం కల్పించాలని 27వ వార్డు ఓటర్లను కోరారు.

# సందడిగా సద్దుల బతుకమ్మ ఆటలు..

### బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో....ఆటపాటలతో

### సంబరాలు

### ఆద్యంతం ఉత్సాహభరితంగా బతుకమ్మ సంబరాలు



**ఎటపాక, అక్టోబర్ 18 (మీ వార్త ప్రతినిధి):** బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ మండల వ్యాప్తంగా బతుకమ్మ సంబరాలు చివరి రోజు ఆదివారం సందడిగా జరిగాయి. సద్దుల బతుకమ్మ సంబరాల్లో భాగంగా ఆయా గ్రామాల్లో మహిళలు పెద్ద ఎత్తున హాజరై నృత్యాలు చేశారు. వివిధ రకాల పువ్వులతో తయారు చేసిన బతుకమ్మలు భారీ గా పేర్చి బతుకమ్మ పాటలతో ఉత్సవం తలపించేలా సంబరాలు చేశారు. గన్నేరుకొయ్యలపాడు, గన్నవరం,కాపుగోంపల్లి, సీతాపురం, నల్లకుంట, తోటపల్లి, నందిగామ, చోడవరం వెంకటరెడ్డిపేట నెల్లిపాక, రాయనపేట, కృష్ణవరం, వినాయకపురం, గుండాల, గౌరీదేవిపేట గ్రామాల్లో అధికసంఖ్యలో మహిళలు సందడి చేశారు. గౌరీదేవిపేటలో అభయాంజనేయ స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. సంప్రదాయ వస్త్రాలంకరణలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# పాలకొల్లులో ఆల్ ఇండియా సీనియర్ ర్యాంకింగ్ టెన్నిస్ టోర్నమెంట్ పోటీలను ప్రారంభించిన మంత్రి రామనాయుడు

**పాలకొల్లు అక్టోబర్ 18 మీ వార్త జిల్లా ప్రతినిధి.** పాలకొల్లు కాస్మో కల్చరల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఆధ్వర్యంలో సీహెచ్ బుద్ధ అవతారం రాజు పేరిట ఆరు రోజుల పాటు టెన్నిస్ పోటీలు. ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు వివిధ రాష్ట్రాల నుంచి టోర్నమెంట్‌కు హాజరైన సీనియర్ టెన్నిస్ క్రీడాకారులు. ఆరోగ్య పరిరక్షణకు, శారీరక దారుఢ్యానికి క్రీడలు ఎంతో దోహదపడతాయి – – మంత్రి నిమ్మల రామానాయుడు. యువత చెడు మార్గాల్లో పయనించకుండా క్రీడలు దోహదపడతాయి.. క్రీడా స్ఫూర్తితో పాటు క్రమశిక్షణ, పట్టుదల అలవడతాయి. క్రీడా పోటీలతో పాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న కాస్మో కల్చరల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ సేవలు అభినందనీయం. సీనియర్ క్రీడాకారులకు వేదిక కల్పించడం ద్వారా క్రీడల అభివృద్ధికి నిర్వాహకులు చేస్తున్న కృషి ప్రశంసనీయం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గత ప్రభుత్వం తీవ్ర అప్పుల భారంలోకి నెట్టి వారసత్వంగా అప్పగించింది. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజా సంక్షేమం, రాష్ట్ర



అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. పాలకొల్లు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా, అగ్రగామిగా నిలిపేందుకు అహర్నిశలు కష్టపడి పనిచేస్తున్నాను.

# తాడేపల్లిగూడెంలో తెలుగుదేశాన్ని బ్రతికించండి

## పరిశీలకుల ఎదుట కార్యకర్తల నిరసన

## శ్రీధర్ కు న్యాయం చేయాలంటూ పార్టీ కార్యాలయంలో ముట్టడి

**తాడేపల్లిగూడెం, అక్టోబర్ 18 (మీ వార్త ప్రతినిధి)** తాడేపల్లిగూడెంలో తెలుగుదేశం పార్టీని బ్రతికించాలంటూ కార్యకర్తలు పరిశీలకులను చుట్టుముట్టి నిలదీశా రు. కూటమి పొత్తులో భాగంగా తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ జనసేనకు కేటాయించడంతో తెలుగుదేశం పార్టీలో తీవ్ర నిరసన పెల్లుబికింది. రెండు రోజుల క్రితం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గొర్రెల శ్రీధర్ ఇంటి వద్ద పార్టీ శ్రేణులు తీవ్ర నిరసన వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. మున్సిపల్ చైర్మన్ పదవిని తెలుగుదేశానికి కేటాయించడంతో పాటు చైర్మన్ అభ్యర్థిత్వాన్ని గొర్రెల శ్రీధర్ కు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో ఆదివారం పార్టీ నుంచి పరిశీలకులు ఇక్కడకు వచ్చారు. నరసాపురం పార్లమెంటు నియోజకవర్గం పార్టీ ఎన్నికల పరిశీలకులు భాష్యం రామకృష్ణ, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు మంతెన రామరాజు లు ముందుగా పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వలవల బాబ్జి తదితర ముఖ్య నాయకులతో అంతర్గత సమావేశం నిర్వహించారు. అనంతరం వారు బయటకు రాగానే అక్కడ వేచి ఉన్న కార్యకర్తలు ఒక్కసారిగా గట్టిగా నినాదాలు చేస్తూ వారిని చుట్టుముట్టారు. ఎమ్మెల్యే, మార్కెట్ కమిటీ చైర్మన్



పదవులు జనసేనకి ఇచ్చారు కాబట్టి మున్సిపల్ చైర్మన్ పదవి తెలుగుదేశానికి ఇవ్వాలని వారు పట్టు పట్టారు. లేకపోతే ఇక్కడ పార్టీ బతికే పరిస్థితి లేదని వాపోయారు. 27 సంవత్సరాలుగా పార్టీఏ ప్రాణంగా పని చేస్తున్న గొర్రెల శ్రీధర్ లాంటి వాళ్ళకే అన్యాయం జరిగితే, ఇక సామాన్య కార్యకర్తల పరిస్థితి ఏంటి అని కార్యకర్తలు గట్టిగా ప్రశ్నించారు. పరిశీలకులు భాష్యం రామకృష్ణ స్పందిస్తూ ఇక్కడ కార్యకర్తల మనోభావాలను, అభిప్రాయాలను అధిష్టానం దృష్టికి తీసుకు వెళ్తానని హామీ ఇచ్చారు. అలాగే కూటమి పొత్తులో భాగంగా తాడేపల్లిగూడెం మున్సిపల్ చైర్మన్ పదవి జనసేనకు ఇచ్చినందున, ఒకవేళ ఆ పదవి కాకపోయినా అంతకంటే ఉన్నతమైన పదవి గొర్రెల శ్రీధర్ కు ఇప్పించేందుకు అవసరమైతే తన పదవిని సైతం ఫణంగా పెడతానని కార్యకర్తలకు హామీ ఇచ్చారు. అయినప్పటికీ కార్యకర్తలు శాంతించలేదు. ఇంతకుముందు ఇక్కడకు వచ్చిన పరిశీలకులు ఇలాంటి మాటలు చాలా చెప్పారు కానీ అది జరగదు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యకర్తలు నిరసన వ్యక్తం చేస్తుండగానే వారి మధ్యలో నుంచి గొర్రెల శ్రీధర్ ఇంటికి వెళతామంటూ పరిశీలకులు అక్కడి నుంచి నిష్క్రమించారు. అనంతరం గొర్రెల శ్రీధర్ ఇంటికి వెళ్లి చర్చలు జరిపారు. ఆదివారం రాత్రి 8:30 గంటల సమయానికి కూడా ఇంకా చర్చలు జరుగుతూనే ఉన్నాయి.

# అమలాపురంలో అబ్బిరెడ్డి రామదాసు చెడీ తాలింఖానా యుద్ధ విద్య ప్రదర్శన









## 1856లో ప్రారంభమైన ప్రాచీన యుద్ధ కళకు ఘనమైన చరిత్ర

## దసరా ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా చెడీ తాలింఖానా

**అమలాపురం, మీ వార్త ప్రతినిధి,అక్టోబర్ 18** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలోని వెంకన్నబాబు ఆలయం వద్ద ఆదివారం అబ్బిరెడ్డి రామదాసు చెడీ తాలింఖానా యుద్ధ విద్యను ప్రదర్శించారు. పూర్వీకుల నుంచి వారసత్వంగా వస్తున్న ఈ ప్రాచీన యుద్ధ కళను ప్రదర్శిస్తూ, దాని చారిత్రక ప్రాధాన్యతను మరోసారి చాటిచెప్పారు. తరతరాలుగా కొనసాగుతున్న ఈ విద్య అమలాపురం ప్రాంత సాంస్కృతిక సంప్రదాయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. ఈ సందర్భంగా అబ్బిరెడ్డి రామదాసు వారసులు అబ్బిరెడ్డి మల్లేష్, అబ్బిరెడ్డి సురేష్ మాట్లాడుతూ.. అబ్బిరెడ్డి రామదాసు 1856 సంవత్సరంలో చెడీ తాలింఖానా యుద్ధ విద్యను స్థాపించినట్లు తెలిపారు. అప్పట్లో ప్రజలు ఆత్మరక్షణ కోసం ఇటువంటి యుద్ధ విద్యలను నేర్చుకునేవారని వివరించారు. శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవడంతో పాటు, ఆపద సమయంలో తమను తాము రక్షించుకునేందుకు ఈ విద్య ఎంతగానో ఉపయోగపడేదని పేర్కొన్నారు.

**దసరా ఉత్సవాల్లో ప్రత్యేక ప్రదర్శన**

1893 సంవత్సరం నుంచి దసరా ఉత్సవాల సందర్భంగా అమలాపురం పురవీధుల్లో చెడీ తాలింఖానా యుద్ధ విద్యను ప్రదర్శించడం ఆనవాయితీగా కొనసాగుతోందని వారసులు వెల్లడించారు. ఎన్నో సంవత్సరాలుగా ఈ సంప్రదాయం కొనసాగుతూ స్థానిక ప్రజలకు యుద్ధ కళా నైపుణ్యాలను పరిచయం చేస్తోందన్నారు. పూర్వీకులు ప్రారంభించిన ఈ విద్యను భావితరాలకు అందించాలనే లక్ష్యంతో తాము ముందుకు సాగుతున్నామని తెలిపారు.

**ఒళ్లు గగుర్పొడిచే సాహస విన్యాసాలు**

చెడీ తాలింఖానా యుద్ధ విద్యలో భాగంగా అగ్గి బరాటాలు, కత్తులతో చెడీ విన్యాసాలు వంటి సాహస ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని వారు వివరించారు. అంతేకాకుండా మనుషులపై కూరగాయలు, కొబ్బరికాయలు ఉంచి వాటిని కొట్టడం వంటి విన్యాసాలు కూడా ఈ విద్యలో భాగంగా ఉంటాయని తెలిపారు. ఆయా ప్రదర్శనల్లో నైపుణ్యం, ఏకాగ్రత, సమయస్ఫూర్తి ఎంతో అవసరమని పేర్కొన్నారు. పూర్వకాలంలో ఆత్మరక్షణ కోసం ఉపయోగించిన ఈ యుద్ధ కళ కాలక్రమేణా దసరా ఉత్సవాల్లో సంప్రదాయ ప్రదర్శనగా రూపాంతరం చెందిందని తెలిపారు. ఈ విద్యలోని ప్రత్యేక విన్యాసాలు ప్రజల్లో ఆసక్తిని కలిగించడంతో పాటు, పాతకాలపు యుద్ధ కళలపై అవగాహన పెంపొందించేందుకు దోహదపడుతున్నాయని చెప్పారు. వారసత్వ సంపదను

**కాపాడటమే లక్ష్యం**

ప్రస్తుత తరానికి ప్రాచీన యుద్ధ కళల విశిష్టతను పరిచయం చేయడం, పూర్వీకుల నుంచి అందిన సంప్రదాయాన్ని పరిరక్షించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని అబ్బిరెడ్డి మల్లేష్, అబ్బిరెడ్డి సురేష్ పేర్కొన్నారు. ఈ ఏడాది కూడా దసరా ఉత్సవాల్లో చెడీ తాలింఖానా యుద్ధ విద్యను ఘనంగా ప్రదర్శించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు.

అబ్బిరెడ్డి రామదాసు ప్రారంభించిన ఈ యుద్ధ విద్యను భవిష్యత్తు తరాలకు అందించడంతో పాటు, అమలాపురం ప్రాంత చారిత్రక, సాంస్కృతిక వారసత్వంలో భాగమైన ఈ సంప్రదాయాన్ని నిలబెట్టేందుకు కృషి చేస్తామని వారు తెలిపారు.

## దసరా పండుగ సందర్భంగా ఓపీ సేవల

**వరంగల్ :** ప్రభుత్వం ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తోంది. ఈ క్రమంలో వరంగల్?లోని సూపర్? స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణాన్ని పూర్తి చేసి, దసరా పండుగ సందర్భంగా ఓపీ సేవలను ప్రారంభించడానికి సిద్ధమవుతోంది. వరంగల్?లోని ఎంజీఎం ఆస్పత్రి భవనం ప్రస్తుతం శిథిలావస్థకు చేరింది. ఈ నేపథ్యంలో, ప్రభుత్వం త్వరగా సూపర్? స్పెషాలిటీ ఆస్పత్రి భవనంలో వైద్య విభాగాలను తరలించి, సేవలు ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా ఇన్?ఛార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. 24 అంతస్తులతో నిర్మితమవుతున్న ఈ ఆస్పత్రిలో ముందుగా ఓపీ సేవలను ప్రారంభించాలని నిర్ణయించారు. ఈ ఏడాది దసరా నుంచి సేవలు అందుబాటులోకి రానున్నాయి. నవంబర్ చివరి నాటికి లేదా డిసెంబర్?లో పూర్తిగా వైద్య సేవలు అందించేందుకు ఏర్పాట్లు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. గురువారం, మంత్రి సీతక్క మరియు పలువురు ప్రజాప్రతినిధులతో కలిసి నూతన ఆస్పత్రి భవనాన్ని పరిశీలించారు. ఓపీ సేవలను ప్రారంభించేందుకు అవసరమైన ఏర్పాట్లు మరియు జాగ్రత్తలపై ఆమె కొన్ని సూచనలు చేశారు.మాజీ బీఆర్?ఎస్? ప్రభుత్వం కేవలం జీవోలు ఇచ్చి నిర్మాణాలను అసంపూర్తిగా వదిలేసిందని మంత్రి సీతక్క ఆరోపించారు. నిర్మాణాలను మొండి గోడల దశలో విడిచిపెట్టారని ఆమె పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొని, ఆటంకాలు లేకుండా నిర్మాణాన్ని పూర్తి చేశామని ఆమె వెల్లడించారు. మంత్రుల వెంట ఎంపీ బలరాం నాయక్, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్? రెడ్డి, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ ?రెడ్డి, రేవూరి ప్రకాశ్? రెడ్డి, నాగరాజు, ఎమ్మెల్సీ బస్వరాజ్? సారయ్య, కుడా ఛైర్మన్? సుధారాణి, కలెక్టర్?లు సత్య శారద, చాహత్?భాజ్?పాయ్? తదితరులు ఉన్నారు.వరంగల్? సెంట్రల్? జైలు స్థలంలో 56

## వెంకటనగరంలో అక్రమంగా దేవస్థానం భూమిలో గ్రావెల్ రోడ్డు నిర్మిస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి





**పాయకరావుపేట, మీ వార్త ప్రతినిధి,అక్టోబరు 18 :** అనకాపల్లి జిల్లా, పాయకరావుపేట మండలం, వెంకటనగరం గ్రామంలో శ్రీ బంగారమ్మ తల్లి ఆలయానికి చెందిన దేవస్థానం భూమిలో అక్రమంగా గ్రావెల్ రోడ్డు నిర్మిస్తోన్న వ్యక్తులపై వెంటనే చర్యలు తీసుకోవాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వెంకటనగరం గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ చోడిపిల్లి శ్రీనివాస్ ఆదివారం అధికారులకు ఫిర్యాదు చేశారు. గ్రామానికి చెందిన పెనుమత్స అప్పల నరసింహరాజు, పెనుమత్స కాశీ విశ్వనాథ రాజు, వంకా శివ కుమార్ అనే వ్యక్తులు నిబంధనలకు విరుద్ధంగా దేవాదాయ భూమిలో అక్రమంగా గ్రావెల్ రోడ్డు నిర్మిస్తున్నారని దేవాదాయ ధర్మాదాయ శాఖ యలమంచిలి ఇన్స్పెక్టర్ డి ఉమాదేవికి ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన ఆమె తన సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం ఈ రోడ్డు నిర్మాణ పనులను నిలిపివేయించాలని పాయకరావుపేట తహసీల్దారు, పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీంతో స్పందించిన అధికారులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని గ్రావెల్ రోడ్డు నిర్మాణ పనులను నిలిపి వేశారు.

## వైస్సార్సీపీ కి గుడ్ బై పలికిన మాజీ సొసైటీ చైర్మన్



**చింతూరు, అక్టోబర్ 18 మీ వార్త ప్రతినిధి** : చింతూరు మండలంలోని మల్లంపేట గ్రామానికి చెందిన వైస్సార్సీపీ సీనియర్ నేత శ్యామల.విజయ్ రెడ్డి మాజీ సొసైటీ చైర్మన్ గత కొంత కాలంగా పార్టీకి దూరంగా ఉంటూ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ కి రాజీనామా చేస్తున్నట్లు ఆదివారం సోషల్ మీడియా మీ వార్త పత్రిక అధికార ప్రకటనలో తెలిపారు,

## దసరాకు హైడ్రా పోలీస్ స్టేషన్



**హైదరాబాద్ :** హైడ్రా పరిధిలోని సరస్సులు, చెరువులు, రోడ్లు, పార్కులు, లేఅవుట్‌లలోని ఖాళీ స్థలాలను ఆక్రమించిన వారిపై క్రిమినల్? కేసులు నమోదు చేయడానికి హైడ్రా పోలీస్? స్టేషన్? సిద్ధమవుతోంది. ఇటీవల అమల్లోకి వచ్చిన క్యూర్? చట్టంతో, హైడ్రా కోసం ప్రత్యేక పోలీస్? స్టేషన్? ఏర్పాటు చేయడం, అధికారాలపై స్పష్టత ఇవ్వడం జరిగింది. అయితే, ఈ చట్టాన్ని ఎలా అమలు చేయాలో సంబంధించి మార్గదర్శకాలు త్వరలో విడుదల కానున్నాయి. దసరా పండుగకు ముందు లేదా పండుగ తర్వాత ఈ కార్యకలాపాలు ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో, హైడ్రా, మూడు మున్సిపల్? కార్పొరేషన్ల అధికారుల కోసం అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాల్లో హైడ్రా పరిధి, క్యూర్? చట్టం కల్పించిన అధికారాలు, వాటిని ఎలా అమలు చేయాలో వివరిస్తారు. సెక్షన్? 241(3) ప్రకారం, క్యూర్? చట్టంలోని 28వ అధ్యాయం, సెక్షన్? 241(3) హైడ్రా స్పష్టం చేస్తోంది. ఈ సెక్షన్ల కింద క్రిమినల్? కేసులు నమోదు చేయవచ్చు. ప్రభుత్వ ఉద్యోగి విధులను అడ్డుకోవడం, ఉద్యోగిపై దాడి చేయడం, జలాశయాలను కలుషితం చేయడం వంటి చర్యలకు ఈ సెక్షన్లు వర్తిస్తాయి. అయితే, ప్రజలు ఇచ్చిన ఫిర్యాదుల ఆధారంగా లేదా కమిషనర్? సిఫార్సుతో కేసులు నమోదు చేయాలా అనే విషయాన్ని ప్రభుత్వం స్పష్టం చేయాల్సి ఉంది. ఈ కేసులపై నాంపల్లిలోని తొమ్మిది మెట్రోపాలిటన్? మెజిస్ట్రేట్? కోర్టులో విచారణ జరగనుంది. ప్రభుత్వ భూముల ఆక్రమణలపై రెవెన్యూ అధికారులు ఇచ్చే ఫిర్యాదుల ఆధారంగా హైడ్రా చర్యలు తీసుకుంటుందని కమిషనర్? ఏవీ.రంగనాథ్? తెలిపారు. కప్రా చెరువు పునరుద్ధరణ పనులు పూర్తయ్యాయని, రూ.35 కోట్ల ఖర్చుతో చేపట్టిన ఈ పనులు 450 రకాల వలస పక్షులకు ఆవాసంగా మారాయని హైడ్రా బుధవారం మీడియాకు వెల్లడించింది. హైడ్రా ఇప్పటికే వందల ఎకరాల భూములను, పలు చెరువులు, పార్కులు, నాలాలు అన్యాక్రాంతం కాకుండా సంరక్షించిందని కమిషనర్? రంగనాథ్? వివరించారు. వేర్వేరు పోలీస్ స్టేషన్‌లో 50కి పైగా కేసులు విచారణలో ఉన్నాయని ఆయన తెలిపారు. హైడ్రా పోలీస్ స్టేషన్?అందుబాటులోకి వస్తే, ఆయా కేసులన్నీ హైడ్రాకు బదిలీ అవుతాయని గతంలో వివరించారు. కొత్త కేసులు వేగంగా నమోదవుతాయని రంగనాథ్ పేర్కొన్నారు. సమస్య మూలాల్లోకి వెళ్లి చెరువుల ఆక్రమణలను అడ్డుకోవడం, నకిలీ పత్రాలు సృష్టించి ప్రభుత్వ ఆస్తులను కొల్లగొడుతున్న అధికారులను, సిబ్బందిని, ఆక్రమణదారులను పక్కా ఆధారాలతో జైలుకు పంపడమే లక్ష్యమని రంగనాథ్ తెలిపారు.

## టామ్‌కామ్ వ్యవహారంపై సీఐడీ విచారణ జరిపించాలి

-మొదటిపేజీ తరువాయి

ఈ వ్యవహారంలో వాస్తవాలను వెలుగులోకి తీసుకురావడానికి సీఐడీతో లేదా న్యాయ విచారణతో దర్యాప్తు జరిపించాలని, బాధ్యులుగా తేలిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విదేశీ ఉద్యోగాల కల్పనకు సంబంధించి ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేసి, నియామక ప్రక్రియ, వసూళ్లు, ఉద్యోగాల పురోగతిపై పూర్తి వివరాలు వెల్లడించాలని కోరారు.

**నిరుద్యోగులకు అండగా ఉంటాం**

విదేశాల్లో ఉద్యోగాలు సాధించాలనే ఆశతో యువత అప్పులు చేసి, కుటుంబ ఆస్తులు తాకట్టు పెట్టి డబ్బులు చెల్లించడం ఆందోళనకరమని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో బాధితులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. బాధితుల సమస్యలను పరిష్కరించే వరకు బీఆర్ఎస్ వారి పక్షాన నిలబడి పోరాడుతుందని స్పష్టం చేశారు. అయితే, ఈ ఆరోపణలపై ప్రభుత్వం లేదా టామ్‌కామ్ సంస్థ అధికారికంగా స్పందించిన వివరాలు అందుబాటులో ఉన్న సమాచారంలో లేవు. ఆరోపణలపై అధికారిక విచారణ జరిగితేనే వసూళ్లు, ఉద్యోగ నియామకాల పరిస్థితి, బాధ్యత వహించాల్సిన వ్యక్తుల వివరాలపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

**అసలేంటి టామ్‌కామ్?**

తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్‌కామ్) విదేశాల్లో ఉద్యోగాలు కోరుకునే రాష్ట్ర యువతకు అవకాశాలు కల్పించేందుకు పనిచేసే సంస్థ. విదేశీ ఉద్యోగాల నియామక ప్రక్రియలో మధ్యవర్తుల మోసాలను తగ్గించడం, అభ్యర్థులకు సరైన మార్గదర్శకత్వం అందించడం దీని ప్రధాన ఉద్దేశం. అధికారిక ప్రక్రియ ద్వారా అభ్యర్థుల వివరాలను నమోదు చేసుకుని, వారి అర్హతలు, నైపుణ్యాలకు అనుగుణంగా విదేశీ ఉద్యోగావకాశాల గురించి సమాచారం అందించడం, నియామక ప్రక్రియలో సహకరించడం వంటి సేవలను ఈ సంస్థ అందిస్తుంది. అయితే, ప్రతి ఉద్యోగానికి సంబంధించిన అర్హతలు, ఎంపిక విధానం, ఫీజులు, నియామక గడువులు వేర్వేరుగా ఉండవచ్చు. అభ్యర్థులు అధికారిక ప్రకటనలను పరిశీలించి, చెల్లింపులకు సంబంధించిన రసీదులు, ఒప్పందాలు భద్రపరచుకోవడం ముఖ్యం.

**టామ్‌కామ్ ద్వారా ఏయే దేశాల్లో ఉద్యోగావకాశాలు?**



# అమెరికాలో హిస్టారికల్ వరల్డ్ ప్రీమియర్

దేశమంతా ఎదురు చూస్తున్న పాన్ ఇండియా పౌరాణిక దృశ్యకావ్యం 'రామాయణ'. నితీశ్ తివారీ రూపొందిస్తున్న ఈ వెండితెర ఇతిహాసంలో సీతారాములుగా సాయిపల్లవి, రణబీర్‌కపూర్ నటిస్తున్న విషయం తెలిసిందే. దాదాపుగా మూడువేల కోట్ల నిర్మాణ వ్యయంతో రెండు భాగాలుగా నమిత్ మల్హోత్రా నిర్మిస్తున్న ఈ ఫ్రాంచైజీలోని తొలి భాగం దీపావళి కానుకగా నవంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా హిందీ, తెలుగు, కన్నడ, తమిళం, మలయాళ భాషల్లో విడుదల కానున్నది. ఈ నేపథ్యంలో మేకర్స్ వరల్డ్ ప్రీమియర్‌కు సిద్ధమవుతున్నారు. ఈ నెల 27న సాయంత్రం అమెరికా లాస్ ఎంజెల్స్‌లోని అకాడమీ మ్యూజియం ఆఫ్ మోషన్ పిక్చర్స్‌లో ఉన్న డేవిడ్ గెఫెన్ థియేటర్‌లో ఈ సినిమా వరల్డ్ ప్రీమియర్ జరుగనున్నది. ఆహ్వానం ఉన్నవారికి మాత్రమే ప్రవేశం కల్పించే ఈ ప్రీమియర్‌కు హాలీవుడ్ ప్రముఖుల, దర్శకులు, అంతర్జాతీయ మీడియా ప్రతినిథులు, పలువురు ప్రపంచ సినీ ప్రముఖులు హాజరుకానున్నారు. ఎన్నో అంతర్జాతీయ కార్యక్రమాలకు, ఆస్కార్ వేడుకలకు వేదికగా నిలిచిన అకాడమీ మ్యూజియంలో 'రామాయణ' ప్రీమియర్ జరుగనుండటం భారతీయ సినీచరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ ఘట్టమని మేకర్స్ చెబుతున్నారు. 945మంది ప్రేక్షకులు కూర్చునే సామర్థ్యం ఉన్న ఈ థియేటర్‌లో 3డీ ఫార్మాట్‌లో ఈ సినిమా స్క్రీనింగ్ జరుగనున్నది. ఇక ఈ ఫ్రాంచైజీకి చెందిన రెండో భాగం వచ్చే ఏడాది దీపావళికి రానున్న విషయం తెలిసిందే.

# రివార్డులతోపాటు అవార్డులూ సాధించే సినిమా



నరేశ్ వీకే, అనుపమ పరమేశ్వరన్, తరుణ్‌భాస్కర్, అఖిల్ ఉడ్డెమారి ప్రధాన పాత్రధారులుగా రూపొందిన ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'క్రేజీ కల్యాణం'. బద్రప్ప గాజుల దర్శకుడు. బూసం జగన్‌మోహన్‌రెడ్డి నిర్మాత. ఇటీవలే విడుదలైన ఈ సినిమా థియేటర్లలో ప్రదర్శితమవుతున్నది. ఈ సందర్భంగా ఆదివారం హైదరాబాద్‌లో ఈ సినిమా సక్సెస్‌మీట్‌ని నిర్వహించారు. చిత్ర కథానాయిక అనుపమ పరమేశ్వరన్ మాట్లాడుతూ 'ఆడియన్స్ రెస్పాన్స్ అద్భుతంగా ఉంది. గట్స్, ప్యాషన్ ఉన్న ఇలాంటి టీమ్ ఉంటేనే, ఈ తరహా విజయాలు సాధ్యమవుతాయి. నేను కమర్షియల్ సినిమాలతోపాటు కంటెంట్ ఓరియెంటెడ్ సినిమాలు కూడా చేస్తుండటం వల్ల ప్రేక్షకులకు వినోదంతో పాటు మంచి సందేశం కూడా ఇవ్వగలుతున్నా. వినోదం, సందేశం రెండూ ఉన్న సినిమా 'క్రేజీకల్యాణం" అని పేర్కొన్నారు. దసరా పండక్కి రక్తపాతాలతో కూడిన సినిమాలతోపాటు రక్తసంబంధాల కథల్ని కూడా చూస్తామని ప్రేక్షకులు రుజువు చేశారని, భావోద్వేగాలతో ప్రతి తెలుగువాడినీ కలిపే సినిమా ఇదని, రివార్డ్స్‌తోపాటు ఈ సినిమా అవార్డులను కూడా సాధిస్తుందని అగ్రనటుడు నరేశ్ వీకే నమ్మకం వెలిబుచ్చారు. ఇంకా చిత్రబృందమంతా మాట్లాడారు.

# హానెస్ట్‌గా తీసిన గ్లోబల్ సినిమా 'కల్ట్'




'మొదటి అయిదు నిమిషాలకే ప్రేక్షకులను కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్లే సినిమా ఇది. ఇదో గ్లోబల్ కంటెంట్. అందుకే ఈ సినిమాను జపనీస్,స్పానిష్ భాషల్లో కూడా డబ్ చేశాం. ఇది భాషను దాటి వెళ్లే సినిమా. రెండు గంటల 20 నిమిషాల పాటు ఇంటెన్స్ డ్రామా ఉంటుంది. యాక్షన్ కంటే ఆడియన్స్ డ్రామాకు కనెక్టవుతారు. నేను ఎక్స్‌పెరిమెంట్ చేసిన ప్రతిసారీ ఆడియన్స్ కనెక్ట్ అయ్యారు. ఇందులో ఎలాంటి ఈక్వేషన్స్, క్యాలిక్యులేషన్స్ ఉండవు. చాలా హానెస్ట్‌గా ఈసినిమా చేశాం. ఇందులో 150మంది ప్రొఫెషనల్ యాక్టర్స్ ఉన్నారు. వారంతా కేవలం నా కోసం ఈ సినిమాలో భాగమయ్యారు. నటుడిగానే కాక, దర్శకునిగా కూడా నాకు సంతృప్తిని ఇచ్చిన సినిమా 'కల్ట్" అని విశ్వక్‌సేన్ అన్నారు. ఆయన నటిస్తూ స్వీయ దర్శకత్వం వహించిన సినిమా 'కల్ట్'. సందీప్ కాకరాల నిర్మాత. ఈ నెల 30న సినిమా విడుదల కానున్నది. ఈ సందర్భంగా ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన ఈ సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో విశ్వక్‌సేన్ మాట్లాడారు. ఇంకా నిర్మాత సందీప్ కాకరాల, యాక్టర్ ఈజీ, అనిరుధ్, కార్తికేయ, తారక్ పొన్నప్ప కూడా మాట్లాడారు. గోవాలోని ఒక నిర్మానుష్య ఐలాండ్ ఎస్టేట్‌లో 300మందికి పైగా చిక్కుకుపోవడంతో ట్రైలర్ మొదలైంది. ఆద్యంతం ఉత్కంఠభరితంగా ట్రైలర్ సాగింది. ట్రైలర్‌లో విశ్వక్ పాత్ర విభిన్న కోణాల్లో కనిపించింది. వాస్తవంగా జరిగిన భయానక సంఘటనల స్ఫూర్తితో రూపొందిన తొలి ఇండియన్ స్లాషర్ థ్రిల్లర్ ఇదని మేకర్స్ చెబుతున్నారు.

# షూటింగ్ పూర్తి




మెగా హీరో సాయిదుర్గతేజ్ నటిస్తున్న యాక్షన్ అడ్వెంచర్ 'సంబరాల ఏటి గట్టు' రోహిత్ కేపీ దర్శకత్వంలో ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై కె.నిరంజన్‌రెడ్డి, చైతన్యరెడ్డి నిర్మిస్తున్న ఈ ప్రతిష్టాత్మక చిత్రం షూటింగ్ విజయవంతంగా పూర్తయింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ ఆదివారం మేకర్స్ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా విడుదల చేసిన 'బిహైండ్ ది సీన్స్' వీడియోలో ఈ సినిమా కోసం వేసిన భారీ సెట్స్‌ని, కొన్ని రా యాక్షన్ సన్నివేశాలతోపాటు టీమ్ మధ్య ఉన్న ఎమోషనల్ బాండింగ్‌ని కూడా చూపించారు. పదికి పైగా భారీ షెడ్యూల్స్‌తో 160 రోజులకు పైగా షూటింగ్ జరిపామని, సాయిదుర్గతేజ్ కెరీర్‌లోనే బిగ్గెస్ట్ మూవీగా 'సంబరాల ఏటిగట్టు' నిలుస్తుందని మేకర్స్ తెలిపారు. షూటింగ్ పూర్తయిన సందర్భంగా యూనిట్ మొత్తానికీ కృతజ్ఞతలు తెలుపుతూ, టీమ్‌తో కలిసి హీరో సాయిదుర్గతేజ్ సంబరాల్లో పాల్గొన్నారు. సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న ఈ చిత్రంలో కన్నడ నటుడు ధనంజయ, ఐశ్వర్యలక్ష్మి, జగపతిబాబు, నరేష్ వీకే, సాయికుమార్, శ్రీకాంత్ మేక, అనన్య నాగళ్ల ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి కెమెరా: వెట్రి పళనిసామి, సంగీతం: బి.అజనీష్ లోక్‌నాథ్.



# ఈనెల 30న జ్యోతి పూర్వాజ్ "కిల్లర్" రిలీజ్

జ్యోతి పూర్వాజ్, పూర్వాజ్ ప్రధాన పాత్రలు చేసిన సై ఫై థ్రిల్లర్ సినిమా "కిల్లర్". మనీష్ గిలాడా, చంద్రకాంత్ కొల్లు, విశాల్ రాజ్, అర్చన అనంత్, గౌతమ్ చక్రధర్ కొప్పిశెట్టి ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. పూర్వాజ్ , పద్మనాభ రెడ్డి.ఏ నిర్మిస్తున్నారు. పూర్వాజ్ దర్శకత్వం వహించాడు. ఈ నెల 30న థియేటర్లలో మూవీ రిలీజ్ కానుంది. ఈ నెల 21న ఈ సినిమా ట్రైలర్ రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఓవర్సీస్‌లోనూ "కిల్లర్" మూవీ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఓఎంజి పిక్చర్స్ ఈ సినిమాను ఓవర్సీస్ డిస్ట్రిబ్యూట్ చేస్తోంది. ఈ సంస్థ "కిల్లర్" సినిమాను అమెరికా, యూరప్, కెనడా, అరబ్ దేశాలు, మలేషియా, న్యూజిలాండ్, రష్యా వంటి దేశాల్లో విడుదల చేయనుంది.